# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 2 | సంచిక : 216 | ఎడిటర్ : వి. శ్రీనివాసరావు | పేజీలు :8 | బుధవారం 29 అక్టోబర్ 2025


# మొంథా' తుఫాన్‌ను ఎదుర్కొనేందుకు యంత్రాంగం సిద్ధంకండి

- డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇన్చార్జి మంత్రి వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- విద్యుత్, టెలికాం, తాగునీటి సరఫరాకు అంతరాయం రానివ్వొద్దు
- డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్, ప్రత్యేక అధికారి,ఇతర శాఖల అధికారులతో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమీక్ష



**కోనసీమ**

తుఫాన్లు, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాలు సహజ సిద్ధంగా సంభవిస్తాయని వాటి వల్ల ప్రాణ, ఆస్తి నష్టాలకు తావు లేకుండా ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో వ్యవహరించాలని కోనసీమ జిల్లా ఇన్చార్జ్ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో ఆయన వివిధ శాఖల అధికారులతో మొంథా తుఫాన్ తీవ్రత, సహాయక చర్యలు, పునరావాస కేంద్రాల నిర్వహణ, రోడ్లు రాక పోకలు, విద్యుత్ సరఫరా అంశాలపై ప్రత్యేక అధికారి విజయరామరాజు, జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అధ్యక్షతన - మిగతా3లో



### ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరంగా

# పాకిస్థాన్‌లోని లాహోర్

- నగరంలో 329గా నమోదైన ప్రమాదకర ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్
- కాలుష్య నగరాల జాబితాలో మూడో స్థానంలో కరాచీ
- పంజాబ్ ప్రావిన్స్ వ్యాప్తంగా నెలకొన్న ప్రజారోగ్య సంక్షోభం
- తీవ్ర ఆరోగ్య సమస్యలు తప్పవని హెచ్చరిస్తున్న నిపుణులు
- ఇళ్లకే పరిమితం కావాలని ప్రజలకు అధికారుల సూచన

# మొంథా అలజడి



- సముద్రంలో ఎగిసిపడుతున్న అలలు
- పలుచోట్ల నీట మునిగిన పొలాలు, నేరకొరిగిన చెట్లు
- ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తం
- రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ వర్షాలు
- లోతట్టు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలింపు
- సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిరంతరం సమీక్ష

**అమరావతి**

మొంథా తుఫాను కారణంగా రాష్ట్రం వ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. చాటా చోట్ల పొలాలు నీటమునిగాయి. భారీ వృక్షాలు నేలకొరిగాయి. రవాణాకు ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రభుత్వ యంత్రాంగం ఎప్పటికప్పుడు స్పందించి లైన్ క్లియర్ చేస్తున్నారు. ముఖ్యంగా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, నెల్లూరు, ప్రకాశం - మిగతా3లో



### తీరానికి చేరువవుతున్న మొంథా..

### భారత రైల్వే శాఖ అప్రమత్తం

- తుఫాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు రైల్వే శాఖ సర్వసన్నద్ధంగా ఉండాలి
- తుఫాను పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలి

### సీసీఐ ద్వారా పత్తి

# కొనుగోలు కేంద్రాలు



- రైతుల వద్ద నుండి ప్రత్తి కొనుగోలు చేయవలసినదిగా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ
- రాష్ట్రంలో ఈ ఏడాది 4.56 లక్షల హెక్టార్లలో పత్తి సాగు చేయగా సుమారు 8 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అంచనా
- కేంద్ర ప్రభుత్వం ప్రత్తికి క్వింటాలుకు రూ. 8,110 కనీస మద్దతు ధర అందించేలా రాష్ట్ర వ్యాప్తంగా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ద్వారా 30 ప్రత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

**అమరావతి**

ప్రస్తుతం నెలకొన్న మొంథా తుఫాను తీవ్రత నేపధ్యంలో, రైతుల శ్రేయస్సు దష్ట్యా పత్తి కొనుగోలు కేంద్రాలు ఈనెల 29 బుధవారం అనగా రేపటి నుండి ప్రారంభించి, రైతుల వద్ద నుండి ప్రత్తి కొనుగోలు చేయవలసినదిగా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని వ్యవసాయ శాఖ మంత్రి కార్యాలయం మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో ఈ ఏడాది 4.56 లక్షల హెక్టార్లలో పత్తి సాగు చేయగా సుమారు 8 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అంచనా వేయబడింది. కేంద్ర ప్రభుత్వం ప్రత్తికి క్వింటాలుకు రూ. 8,110 కనీస మద్దతు ధర అందించేలా - మిగతా3లో



### ప్రతీ ఇంటికి ఒక ప్రభుత్వ ఉద్యోగం

- ఇక జీవిక పథకం కింద ఉన్న వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు
- గ్రామీణ మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి నాయకత్వం వహించే మహిళల కోసం జీవిక అనే పథకం అమలు
- దీనికింద పని చేసేవారిని ప్రభుత్వ ఉద్యోగిగా గుర్తింపు

### వార్డెన్లు రాత్రిపూట హాస్టల్ విద్యార్థులతో

# కలిసి నిద్రించాలి

### తుఫాన్ తీవ్రత దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలి

### రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ ఎస్. సవిత



**అమరావతి**

మొంథా తుఫాన్ నుంచి బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్లో చదువుకునే విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుకుందామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రివర్యులు ఎస్.సవిత ఆదేశించారు. తుఫాన్ తీవ్రంగా ఉండే ప్రాంతాల్లోని విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని స్పష్టంచేశారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, ఎంజేపీ స్కూల్ కార్యదర్శి మాధవీలతతో మంత్రి సవిత మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. మొంథా తుఫాన్ నేపథ్యంలో బీసీ హాస్టళ్ల విద్యార్థుల రక్షణకు తీసుకున్న చర్యల గురించి జిల్లాల వారీగా మంత్రి సవిత అడిగి తెలుసుకున్నారు. పలువురు డీబీసీడబ్ల్యూవోలతోనూ మంత్రి స్వయంగా ఫోన్ చేసి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి సవిత సవిత మాట్లాడుతూ, వార్డెన్లు, ఏబీసీడబ్ల్యూవోలు, ప్రిన్సిపాళ్లు 24 గంటలూ హాస్టళ్లలో ఉండడడంతో పాటు రాత్రి సమయంలో విద్యార్థులతో కలిసి నిద్రపోయేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న హాస్టళ్ల విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో విద్యార్థులకు కాచి చల్లార్చిన నీరు, తాజా ఆహారం మాత్రమే అందివ్వాలన్నారు. బయట ఆహారాలను హాస్టళ్లలోకి అనుమతించొద్దన్నారు. తుఫాన్ నేపథ్యంలో విద్యుత్ కోతలు ఉండే అవకాశముందని, ఇన్వర్టర్లను పొదుపుగా వాడుకోవాలని తెలిపారు. టార్చిలైట్లు, క్యాండిల్స్, అగ్గి పెట్టెలను పెద్ద మొత్తంలో ముందు జాగ్రత్తగా - మిగతా3లో



# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

- 8వ కేంద్ర వేతన సంఘం విధివిధానాలకు కేంద్ర కేబినెట్ ఆమోదం
- కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, పెన్షన్ల పెంపుపై సిఫార్సులు
- నియామకం జరిగిన 18 నెలల్లోగా కమిషన్ నివేదిక సమర్పణ
- దేశ ఆర్థిక పరిస్థితి, రాష్ట్రాలపై ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకోనున్న సంఘం
- సుమారు 50 లక్షల ఉద్యోగులు, 65 లక్షల మంది పెన్షనర్లకు ప్రయోజనం
- 2026 జనవరి 1 నుంచి సిఫార్సులు అమల్లోకి వచ్చే అవకాశం

# ప్రతీ ఇంటికి ఒక ప్రభుత్వ ఉద్యోగం

**పట్నా:** బిహార్‌లో మ్యానిఫెస్టో వేడి షురూ అయ్యింది. బిహార్ రాష్ట్రంలో ప్రతిపక్ష ఇండియా కూటమి మంగళవారం(అక్టోబర్ 28వ తేదీ) తమ మ్యానిఫెస్టోను ప్రకటించింది. ప్రతీ ఇంటికి ఒక ప్రభుత్వ ఉద్యోగం అనే అంశాన్ని మ్యానిఫెస్టోలు చేర్చింది. తాము గెలిస్తే ప్రతీ ఇంటికి ఒక ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని మహాఘట్ బంధన్(మహా కూటమి) సీఎం అభ్యర్థి, ఆర్జీడీ నేత తేజస్వీ యాదవ్ ప్రకటించారు. ఈ మేరకు మ్యానిఫెస్టో విడుదల చేసిన ఆయన.. తమ కూటమి గెలిచిన పక్షంలో 20 రోజుల్లోపే ప్రతీ ఇంటికి ఒక ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని ప్రకటించారు. అదే అంశాన్ని మ్యానిఫెస్టోలో చేర్చామన్నారు. ఇక జీవిక పథకం కింద ఉన్న వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు ఇస్తామన్నారు. గ్రామీణ మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి నాయకత్వం వహించే మహిళల కోసం జీవిక అనే పథకం అమలు చేస్తున్నారు. దీనికింద పని చేసేవారిని ప్రభుత్వ ఉద్యోగిగా గుర్తింపు ఇస్తామన్నారు. కాగా, బిహార్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ రెండు విడతల్లో (నవంబర్ 6, 11) జరుగుతుంది. నవంబర్ 14న ఫలితాలు వస్తాయి.

**27 మంది తిరుగుబాటు నేతల బహిష్కరణ**

రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జేడీ) తాజాగా పార్టీ వ్యతిరేక కార్యకలాపాల ఆరోపణలపై 27 మంది నేతలను పార్టీ నుండి ఆరేళ్లపాటు బహిష్కరించింది. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యాలయం నుండి వచ్చిన అధికారిక ప్రకటన ప్రకారం ఈ జాబితాలో వివిధ నియోజకవర్గాల్లో స్వతంత్ర అభ్యర్థులుగా పోటీకి దిగిన లేదా అధికారిక ఆర్జేడీ అభ్యర్థులను



వ్యతిరేకిస్తున్న నేతలు ఉన్నారు.

**20 నెలల్లోనే..**

నవంబర్‌లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపధ్యంలో రాష్ట్రంలో రాజకీయ వేడి మరింతగా రాజుకుంటోంది. అధికార నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్‌డీఏ)ప్రతిపక్ష మహాఘట్ బంధన్.. రెండూ కూడా పరస్పరం తీవ్ర విమర్శలు చేసుకుంటున్నాయి. అదే సమయంలో ప్రజలకు హామీలను కూడా గుప్పిస్తున్నాయి. రెండు రోజుల క్రితం పట్నాలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే కేవలం 20 నెలల్లో బీహార్‌ను నంబర్ వన్ చేస్తామని పేర్కొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఇది శుభవార్త. లక్షలాది మంది ఎదురుచూస్తున్న 8వ కేంద్ర వేతన సంఘం ఏర్పాటుకు మార్గం సుగమమైంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన మంగళవారం సమావేశమైన కేంద్ర కేబినెట్.. 8వ వేతన సంఘం ఏర్పాటుకు సంబంధించిన విధివిధానాలకు ఆమోదముద్ర వేసింది. దీంతో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, పెన్షనర్ల చెల్లింపుల పెంపుపై ఈ కమిషన్ త్వరలో తన పనిని ప్రారంభించనుంది.

ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా సుమారు 50 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 65 లక్షల మందికి పైగా పెన్షనర్లకు లబ్ధి చేకూరనుంది. వేతన సంఘం ఒక తాత్కాలిక వ్యవస్థలా పనిచేస్తుంది. ఇందులో ఒక ఛైర్‌పర్సన్, ఒక పార్ట్‌టైమ్ సభ్యుడు, ఒక మెంబర్–సెక్రటరీ ఉంటారు. ఈ కమిషన్ తన నియామకం జరిగిన తేదీ నుంచి 18 నెలల్లోగా ప్రభుత్వానికి తన సిఫార్సులను సమర్పించాల్సి ఉంటుంది. అవసరమైతే, తుది సిఫార్సులకు ముందే మధ్యంతర



నివేదికలు కూడా ఇచ్చే వెసులుబాటును కల్పించారు. సిఫార్సులు చేసేటప్పుడు కమిషన్ పలు కీలక అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని కేబినెట్ నిర్దేశించింది. దేశ ఆర్థిక పరిస్థితి, ఆర్థిక క్రమశిక్షణ ఆవశ్యకత, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు నిధుల లభ్యత వంటి అంశాలను పరిశీలించనుంది. అలాగే, ఈ సిఫార్సుల ప్రభావం రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక వ్యవస్థపై ఎలా ఉంటుందో కూడా అంచనా వేయనుంది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేట్ రంగంలోని ఉద్యోగుల జీతభత్యాలు, పని పరిస్థితులను కూడా దృష్టిలో ఉంచుకుని నివేదిక రూపొందించాల్సి ఉంటుంది. సాధారణంగా ప్రతి పదేళ్లకు ఒకసారి కేంద్ర ప్రభుత్వం వేతన సంఘాన్ని ఏర్పాటు చేస్తుంది. ఉద్యోగుల జీతభత్యాలు, పదవీ విరమణ ప్రయోజనాలు, ఇతర సేవా నిబంధనలను సమీక్షించి, వాటిలో మార్పులను సూచించడం ఈ కమిషన్ ప్రధాన విధి. ఈ క్రమంలో, 8వ వేతన సంఘం సిఫార్సులు 2026 జనవరి 1 నుంచి అమల్లోకి వస్తాయని అంచనా వేస్తున్నారు. 7వ వేతన సంఘాన్ని 2014 ఫిబ్రవరిలో ఏర్పాటు చేయగా, దాని సిఫార్సులను ప్రభుత్వం 2016 జనవరి నుంచి అమలు చేసిన విషయం తెలిసిందే. 8వ వేతన సంఘం ఏర్పాటుపై ప్రభుత్వం 2025 జనవరిలో ప్రకటన చేసింది. తాజాగా కేబినెట్ ఆమోదంతో ఈ ప్రక్రియ అధికారికంగా ముందుకు సాగనుంది.

# ఆరెస్సెస్ కార్యకలాపాలపై ఆంక్షలు.. సిద్ధరామయ్య ప్రభుత్వానికి హైకోర్టులో చుక్కెదురు

**ఆరెస్సెస్ కార్యకలాపాలకు ముందస్తు అనుమతిని తప్పనిసరి చేస్తూ ఉత్తర్వులు**

**రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులపై మధ్యంతర స్టే విధించిన హైకోర్టు**

**తదుపరి విచారణ 17వ తేదీకి వాయిదా**

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కార్యకలాపాల వ్యవహారంలో కర్ణాటక ప్రభుత్వానికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. రాష్ట్రంలో ఆరెస్సెస్ తదితర సంస్థల కార్యకలాపాలకు ముందస్తు అనుమతిని తప్పనిసరి చేస్తూ సిద్ధరామయ్య ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులపై హైకోర్టు మంగళవారం మధ్యంతర స్టే విధించింది. తదుపరి విచారణను హైకోర్టు సింగిల్ జడ్జి బెంచ్ నవంబర్ 17వ తేదీకి వాయిదా వేసింది. ఆరెస్సెస్ ఏర్పడి వందేళ్లయిన నేపథ్యంలో భారీస్థాయిలో కవాతులు నిర్వహించేందుకు రాష్ట్ర బీజేపీ నాయకులు సిద్ధమయ్యారు. ఈ తరుణంలో సిద్ధరామయ్య ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రైవేటు సంస్థలు, సంఘాలు తమ కార్యకలాపాల కోసం ప్రభుత్వ మైదానాలు, రహదారులు, బహిరంగ ప్రదేశాలు, విద్యాసంస్థల ఆవరణలను వినియోగించుకోవాలంటే ముందస్తు అనుమతి తప్పనిసరి చేసింది. ఈ మేరకు అక్టోబర్ 18న కర్ణాటక ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఉత్తర్వులను ఎవరైనా ఉల్లంఘిస్తే



చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం అన్ని జిల్లాల యంత్రాంగాలను ఆదేశించింది. అయితే రాష్ట్రంలో అరెస్సెస్‌ను నిషేధించే ఉద్దేశంతో సిద్ధరామయ్య ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని బీజేపీ ఆరోపిస్తోంది. ఈ క్రమంలోనే ప్రభుత్వ ఉత్తర్వులను సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది.

# 'భజనలో.. గోల్డ్ మెడల్ నీకేపో!'

ఒకవేళ భజన అనే పోటీ గనుక ఒలింపిక్స్‌లో ఉండి ఉంటే.. పాకిస్తాన్‌కు కచ్చితంగా ఆ పోటీల్లో గోల్డ్ మెడల్ వచ్చి తీరేదేమో!. విన్నర్ పోడియంలో ఎవరికీ అందనంత ఎత్తులో ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఉండి ఉండేవారేమో!.. ఈ మాటలు అంటోంది ఆ దేశ మాజీ దౌత్యవేత్త హుస్సేన్ హక్కానీ. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మరోసారి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై విపరీతమైన ప్రశంసలు గుప్పించాడు. కంబోడియా–థాయ్‌లాండ్ మధ్య తాజాగా కౌలాలంపూర్ ట్రంప్ సమక్షంలో శాంతి ఒప్పందం కుదరింది. ఈ నేపథ్యంలో.. శాంతి, స్థిరత్వానికి కృషి చేసే నాయకుండంటూ పాక్ ప్రధాని విపరీతమైన పొగడ్తలు గుప్పించారు. మొన్న గాజా శాంతి ప్రణాళిక.. ఇప్పుడేమో ఇది. మధ్యప్రాచ్యం, దక్షిణాసియాలో శాంతి కోసం ట్రంప్ చేసిన కృషి ప్రపంచాన్ని రక్షించింది. లక్షల మంది ప్రాణాలు



పోకుండా నిలబెట్టింది అని షెహబాజ్ పేర్కొన్నారు. దీనిపై పాకిస్తాన్ మాజీ అమెరికా రాయబారి హుస్సేన్ హక్కానీ, షెహబాజ్ షరీఫ్‌పై వ్యంగ్యంగా స్పందించారు. పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ట్రంప్‌ను పొగడటంలో ఒలింపిక్ గోల్డ్ మెడల్ గెలిచే స్థాయిలో ఉన్నారంటూ ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. ఫరీద్ జకారియా వ్యాఖ్యలను ఉటంకిస్తూ.. 'ఇది ఒలింపిక్ క్రీడ అయితే, షరీఫ్ పోడియం మీద గోల్డ్ మెడల్‌తో నిలిచేవారు అని అన్నారు. ఈజిప్ట్‌లో జరిగిన గాజా శాంతి సదస్సులోనూ షరీఫ్ ట్రంప్‌ను విపరీతంగా పొడిగారు. ట్రంప్‌ను శాంతి పురుషుడిగా అభివర్ణిస్తూ నోబెల్ శాంతి బహుమతికి అర్హుడంటూ మాట్లాడారు. ఆ సమయంలో ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ చిత్రమైన హావభావాలు ప్రదర్శించడం విపరీతంగా వైరల్ అయ్యింది. షరీఫ్ మాటలతో కడుపు నిండిపోయిన ట్రంప్ 'ఇక మాట్లాడేం లేదని, ఇంటికి వెళ్లిపోదాం' అంటూ వ్యంగ్యంఆ స్పందించడం మరో కొసమెరుపు. అయితే షెహబాజ్ షరీఫ్ వ్యాఖ్యలను పాక్ పౌరులే భరించలేకపోయారు. అంతలా దిగజారి పొగడాల్సిన అవసరం ఏముందంటూ.. ప్రధానిని తిట్టిపోశారు కూడా.

## తీరానికి చేరువవుతున్న మొంథా.. భారత రైల్వే శాఖ అప్రమత్తం



'మొంథా' తుఫాను ముంచుకొస్తుండటంతో భారత రైల్వే శాఖ అప్రమత్తమైంది. తక్షణ చర్యలు చేపట్టేందుకు వీలుగా తెలుగు రాష్ట్రాల్లో, ఒడిశాలో డివిజనల్ వార్ రూమ్‌లను ఏర్పాటు చేయాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఉన్నతాధికారులను ఆదేశించారు. తుఫాను ప్రభావిత ప్రాంతాలైన దక్షిణ మధ్య రైల్వే, ఈస్ట్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. తుఫాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు రైల్వే శాఖ సర్వసన్నద్ధంగా ఉండాలని సూచించారు. ప్రత్యేకించి విజయవాడ, గుంటూరు, విశాఖపట్నం డివిజన్ల పరిధిలో అవసరమైన యంత్రాలు, సామగ్రితోపాటు సిబ్బందిని తక్షణమే అందుబాటులో ఉంచాలన్నారు. తుఫాను వల్ల ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి తీసుకుంటున్న చర్యలపై అధికారుల నుంచి నివేదిక కోరారు. తుఫాను పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పష్టంచేశారు. అత్యవసర పరిస్థితులు తలెత్తితే తక్షణం స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. తుఫాను కారణంగా రైళ్ల రాకపోకలకు అంతరాయం కలుగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టిసారించాలని పేర్కొన్నారు.


## ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరంగా పాకిస్థాన్‌లోని లాహెూర్



పాకిస్థాన్‌లోని లాహెూర్ నగరం మరోసారి వాయు కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి అవుతోంది. మంగళవారం దట్టమైన పొగమంచు (స్మాగ్) నగరాన్ని కమ్మేయడంతో, ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరంగా నిలిచింది. స్విస్ ఎయిర్ క్వాలిటీ మానిటర్ 'ఐక్యూఎయిర్' ప్రకారం, మంగళవారం ఉదయం 9 గంటల సమయంలో లాహెూర్ వాయు నాణ్యత సూచీ (ఏక్యూఐ) 329గా నమోదైంది. అంతకుముందు ఉదయం లాహెూర్ ఏక్యూఐ 424 వద్ద ఉందని, ఆరోగ్యానికి అత్యంత హానికరమైన పీఎం 2.5 కణాల స్థాయి 287గా నమోదైందని పాకిస్థాన్ పత్రిక 'ది న్యూస్ ఇంటర్నేషనల్' నివేదించింది. లాహెూర్‌తో పాటు, కరాచీ నగరం కూడా ప్రపంచంలోని అత్యంత కాలుష్య నగరాల జాబితాలో మూడో స్థానంలో నిలిచింది. ఇక్కడ ఏక్యూఐ 174గా రికార్డయింది. ఈ స్థాయిలో కాలుష్యానికి ఎక్కువసేపు గురికావడం వల్ల గుండె జబ్బులు, ఊపిరితిత్తుల క్యాన్సర్, స్ట్రోక్, దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులు వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. నగరంలోని కొన్ని ప్రాంతాల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. పాకిస్థాన్‌కు చెందిన 'డాన్' పత్రిక కథనం ప్రకారం, అల్లామా ఇక్బాల్ టౌన్‌లోని సిటీ స్కూల్ వద్ద ఏక్యూఐ 505గా నమోదయింది. ఇది అత్యవసర ఆరోగ్య హెచ్చరిక స్థాయికి సమానం. ఫౌజీ ఫర్టిలైజర్ పాకిస్థాన్ పరిశ్రమ వద్ద ఏక్యూఐ 525గా రికార్డవగా, ఈ ప్రాంతాల్లోని లక్షలాది మంది ప్రాణాంతకమైన గాలిని పీలుస్తున్నారని స్పష్టమవుతోంది. ఈ స్మాగ్ ఎమర్జెన్సీతో పంజాబ్ ప్రావిన్స్‌ను అప్రమత్తం చేశారు. ఫైసలాబాద్, ముల్తాన్ నగరాల్లో ఏక్యూఐ వరుసగా 439, 438గా నమోదైంది. దీంతో పంజాబ్‌లో ప్రజారోగ్య సంక్షోభం నెలకొంది. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, శ్వాసకోశ సమస్యలు ఉన్నవారు బయటకు వెళ్లవద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ప్రతి ఏటా పొగమంచు, వాహన, పారిశ్రామిక కాలుష్యం, వ్యవసాయ వ్యర్థాలను కాల్చడం వల్ల లాహెూర్‌లో ఈ విపత్తు పునరావృతమవుతోంది.

## ఘోర విమాన ప్రమాదం.. 12మంది దుర్మరణం

**నైరోబి:** కెన్యాలో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో 12మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. మంగళవారం ఉదయం కెన్యాలోని క్వాలే కౌంటీలో విమానం కూలింది. పర్యాటకులతో ప్రయాణిస్తున్న విమానం దయాని నుండి మాసాయి మారాలో



కిచ్వా టెంబోకు బయలుదేరింది. అయితే బయలుదేరిన కొద్దిసేపటికే కూలిపోయింది. విమాన ప్రమాదాన్ని కెన్యా పౌర విమానయాన అథారిటీ (కేసీఏఏ) ధృవీకరించింది. ఈ మేరకు ఓ ప్రకటనను విడుదల చేసింది. 'దయాని నుండి కిచ్వా టెంబోకు వెళుతున్న 5%–జజూా% రిజిస్ట్రేషన్ నంబర్ కలిగిన విమానం ఉదయం 8.30 గంటల సమయంలో కూలిపోయింది. విమానంలో 12మంది ప్రయాణికులు ఉన్నారు. ప్రమాదానికి గల కారణాలు , దాని ప్రభావాన్ని నిర్ధారించేందుకు ప్రభుత్వ అధికారులు ప్రమాదం జరిగిన ప్రదేశానికి వెళ్లారు' అని కెన్యా సివిల్ ఏవియేషన్ అథారిటీ ప్రకటనలో పేర్కొంది. పోలీసుల ప్రకారం.. విమాన ప్రమాదంలో మరణించిన 12 మంది ప్రయాణికులు పర్యాటకులని తేలింది. ప్రమాదానికి ఖచ్చితమైన కారణాన్ని పరిశీలించడానికి,దర్యాప్తు చేయడానికి ప్రభుత్వ సంస్థలు ఇప్పటికే సంఘటనా స్థలానికి చేరుకున్నాయని కేసీఏఏ డైరెక్టర్ ఎమిలే ఎన్.రావు తెలిపారు. ప్రమాదానికి ఖచ్చితమైన కారణం ఇంకా నిర్ధారించబడినప్పటికీ, ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఈ విషాదం చోటు చేసుకుందని స్థానిక మీడియా కథనాలు వెలుగులోకి వచ్చాయి. ఉదయం నుండి, తీరప్రాంతం పొగమంచు, మేఘాలతో కప్పబడి ఉండటం వల్ల పైలట్ నియంత్రణ కోల్పోయి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేస్తూ కథనాల్లో హైలెట్ చేశారు.

# అమరావతి కేంద్రంగా మరో జిల్లా

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌లో కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల ఏర్పాటుతో పాటు పేర్ల మార్పుపై ప్రభుత్వం చేపట్టిన కసరత్తు చివరి దశకు వచ్చింది. ఈ అంశాలపై అధ్యయనం చేసేందుకు ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం మంగళవారం మధ్యాహ్నం సీఎం చంద్రబాబుతో సమావేశం కానుంది. ఈ కీలక భేటీలో జిల్లాల సరిహద్దులు, రెవెన్యూ డివిజన్లు, మండలాల ఏర్పాటు, పేర్ల మార్పుపై రాష్ట్రవ్యాప్తంగా అందిన అర్జీలు, వినతులపై చర్చిస్తారు. సీఎం చంద్రబాబు సూచనలు తీసుకుని మంత్రివర్గ ఉపసంఘం తుది నివేదికను రూపొందించనుంది. కొత్త జిల్లాలు, మండలాలు రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు సంబంధించిన ఈ నివేదికను నవంబరు 7వ తేదీన జరిగే ఏపీ కేబినెట్ భేటీలో చర్చించి ఆమోదముద్ర వేసే అవకాశం ఉంది. ఆ తరువాత ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించి, చివరగా గెజిట్‌ను విడుదల చేస్తారు. జనగణన ప్రక్రియ ఉన్న కారణంగ ఈ మొత్తం ప్రక్రియను డిసెంబరు 31వ తేదీ లోగానే పూర్తిచేయాలని కూటమ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.రాష్ట్రంలో కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్, మండల, గ్రామ సరిహద్దులు, పేర్ల మార్పుపై ప్రభుత్వం ఏడుగురు మంత్రులతో ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఆగస్టు 13న తొలి సమావేశం నిర్వహించి, అనంతరం జిల్లాల వారీగా ప్రజలు, వివిధ వర్గాలు, ప్రజాసంఘాల నుంచి వినతులు స్వీకరించింది. ఇటీవల జరిగిన భేటీలో అందిన అన్ని అర్జీలపై చర్చించి, జిల్లాల అధికారుల నుంచి అభిప్రాయాలు సేకరించింది. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలో కొత్త జిల్లా ఏర్పాటుకు సీఎం చంద్రబాబు గతంలో ఇచ్చిన హామీ మేరకు రంపచోడవరం, చింతూరు డివిజన్లతోపాటు 4 విలీన మండలాలతో జిల్లా ఏర్పాటుకు ప్రతిపాదన సిద్ధం చేసినట్లు సమాచారం. ప్రస్తుతం రంపచోడవరం నుంచి జిల్లా కేంద్రమైన పాడేరుకు 187 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోంది. అలాగే, అమరావతి కేంద్రంగా పల్నాడు, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లోని కొన్ని నియోజకవర్గాలతో కొత్త జిల్లా ఏర్పాటు ప్రతిపాదన ఉంది. సచివాలయం, అసెంబ్లీ, కొత్త భవనాల నిర్మాణం పూర్తవుతున్న నేపథ్యంలో శాంతిభద్రతల నిర్వహణ, ప్రొటోకాల్ విధుల పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని అమరావతిని కొత్త జిల్లా ఏర్పాటు చేయడంపై ప్రభుత్వం ఆలోచిస్తోంది. వీటితో పాటు మదనపల్లె కేంద్రంగా జిల్లా ఏర్పాటుకు ఉన్న సాధ్యాసాధ్యాల నివేదికను కూడా సమర్పించనున్నారు.మార్కాపురం కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పాటు చేస్తామని చంద్రబాబు గత ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. అందులో భాగంగా మార్కాపురం కేంద్రంగా కనిగిరి, గిద్దలూరు, దర్శి, మార్కాపురం, యర్రగొండపాలెం నియోజకవర్గాలతో జిల్లా ఏర్పాటుకు ఉపసంఘం సిఫార్సు చేసింది. అద్దంకి నియోజకవర్గాన్ని తిరిగి ప్రకాశం జిల్లాలో కలిపే అంశంపై



స్థానిక ప్రజాప్రతినిధులు హామీ ఇచ్చారు. కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కలపాలనే ప్రతిపాదన ఉంది. రామాయపట్నం పోర్టు ఏర్పాటు చేస్తున్నారు కనుక కందుకూరును శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో కొనసాగించాలా? లేక ప్రకాశం జిల్లాలో చేర్చాలా? అనే అంశంపై రేపు సమావేశంలో డిసైడ్ చేయనున్నారు.

అద్దంకి, మడకశిర సహా సుమారు 10 కొత్త రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. పరిపాలనా సౌలభ్యం మేరకు, ఒక నియోజకవర్గం రెండు, 3 రెవెన్యూ డివిజన్ల పరిధిలో ఉంటే ఒకే నియోజకవర్గ పరిధిలోకి తేవాలని ప్రభుత్వం భావిస్తోంది. ఆదోని మండలంలో జనాభా ఎక్కువగా ఉన్నందున, ఈ మండలాన్ని విభజించాలని ప్రజల వినతులపైనా నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. మండపేట, కొత్తపేట, ఎస్.కోట సహా కొన్ని నియోజకవర్గాలను మరో జిల్లాకు మార్చాలనే ప్రతిపాదనలు ఉపసంఘం సీఎం దృష్టికి తీసుకెళ్లనుంది.

న్యూఇయర్ కు ముందే ప్రకటన

న్యూఇయర్‌కు కొత్తగా ఆరు జిల్లాలు. తెలంగాణ నుంచి ఏపీ విడిపోయిన తర్వాత 13 జిల్లాలు ఉండేవి. దాన్ని జగన్ సర్కార్ 26 జిల్లాలుగా మార్చింది. జిల్లా కేంద్రాలు, సరిహద్దులు, జిల్లాల పేర్లపై వివాదం రగడ నలుగుతూనే ఉంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీకి వివిధ జిల్లాల నుంచి ఎక్కువగా వినతులు వచ్చాయి. వాటిలో కొత్త జిల్లాల ఏర్పాటు వ్యవహారం ఉంది. దీనిపై చంద్రబాబు ప్రభుత్వం దృష్టి సారించిందని తెలుస్తోంది. ఇందుకు కారణాలు లేకపోలేదు. వచ్చే ఏడాది నుంచి కేంద్రప్రభుత్వం జనగణన చేపట్టనుంది. ఈ నేపథ్యంలో 2026 జనవరి ఒకటి నుంచి 2027 మార్చి చివరకు వరకు జిల్లాలు, మండలాలు, గ్రామాల సరిహద్దులు, పేర్ల మార్పుకు ఎలాంటి అవకాశం ఉండదు. ఈ పని చేసినా ఈ ఏడాది డిసెంబర్ 31లోగా చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత ఎన్నికల హడావుడి నెలకొననుంది, ఆ తర్వాత కొత్త జిల్లాల ఏర్పాటు చేయడం దాదాపు అసాధ్యం. ఉత్తరాంధ్ర-సీమలో ఒకొక్కటి. ఈలోగా ఆ పని చేయాలన్నది కూటమి ప్రభుత్వం ఆలోచన. దీని ఆధారంగా చకచకా అడుగులు వేస్తోంది. తెలంగాణ కంటే ఆంధ్రప్రదేశ్.. జనాభా, భౌగోళికంగా పెద్దది. ప్రస్తుతం 26 జిల్లాలు ఉన్నాయి. వీటిని 32 జిల్లాలుగా చేయాలని ప్లాన్ చేస్తోంది కూటమి సర్కార్. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కొత్త జిల్లాలపై సాధ్యాసాధ్యాలపై దృష్టి సారించింది. ఇప్పటికే వివిధ జిల్లాల ప్రజల నుంచి వినతులు స్వీకరించింది కేబినెట్ సబ్ కమిటీ. కొన్ని జిల్లాలు విస్తీర్ణ పరంగా పెద్దదిగా ఉన్నాయి. జిల్లా కేంద్రాలకు రాకపోకలకు సుదూరంగా ఉండడం దీనికి కారణమైంది. వాటిపై ఇప్పుడు చంద్రబాబు సర్కార్ ఫోకస్ చేసింది. న్యూఇయర్ లోపు కొత్తగా ఆరు జిల్లాలను ఏర్పాటు చేయాలని భావిస్తోంది. ఉమ్మడి శ్రీకాకుళం నుంచి పలాస, ప్రకాశం నుంచి మార్కాపురం, చిత్తూరు జిల్లా మదనపల్లె, నెల్లూరు నుంచి గూడూరు, కడప నుంచి రాజంపేట, గుంటూరు నుంచి అమరావతి కొత్త జిల్లాలుగా ఏర్పాటు చేయాలని ఆలోచన చేస్తోంది. దీనిపై కొన్నాళ్లు ప్రచారం సాగుతోంది కూడా. ఈ రెండు నెలల్లో మంత్రివర్గం ఉప సంఘం ఇచ్చే నివేదికను కేబినెట్‌లో పెట్టి చర్చించనుంది. ఈ రెండు నెలల్లో కొత్త జిల్లాల వ్యవహారానికి ఫుల్‌స్టాప్ పెట్టాలని భావిస్తోంది. లేకుంటే మరో 15 నెలలు ఆగాల్సి వుంటుంది. ఈలోగా ఎన్నికలకు సమయం ముంచుకొస్తుంది. ఈ ఏడాది డిసెంబర్ మూడో వారానికి వాటిని పూర్తి చేయాలని ఆలోచన చేస్తోంది. వచ్చే ఏడాది జనవరి 26 నుంచి కొత్త జిల్లాలను అమల్లోకి తీసుకురావాలని భావిస్తున్నట్లు ప్రభుత్వం వర్గాలు చెబుతున్నారు

# కునుకు లేకుండా చేస్తున్న నకిలీ మద్యం కేసు

**తిరుపతి :** ఎవరైనా తప్పు చేయకపోతే నిశ్చింతగా ఉంటారు. తమ తప్పు లేదనుకుంటే దాని గురించి మాట్లాడరు. అయితే ఒకవేళ తప్పు చేసి దొరికిపోతామన్న వారు మాత్రం సందడి చేస్తుంటారు. ఇప్పుడు అటువంటి పరిస్థితిని ఎదుర్కొంటున్నారు మాజీ మంత్రి జోగి రమేష్. నకిలీ మద్యం కుంభకోణంలో అసలు నిందితుడు అద్దేపల్లి జనార్దన్ రావు మాజీ మంత్రి జోగి రమేష్ పేరు ప్రస్తావించిన నాటి నుంచి ఆయన చేస్తున్న హడావిడి అంతా కాదు. జోగి రమేష్ ప్రోత్సాహంతోనే తాము కల్తీ మద్యం తయారు చేసినట్లు అద్దేపల్లి జనార్దన్ రావు స్పష్టం చేశారు. కానీ తనకు ఆయన ఎవరో తెలియదని బుకాయించారు జోగి రమేష్. కానీ అదే జనార్దన్ రావుతో సన్నిహితంగా ఉన్న ఫోటోలు ఒక్కొక్కటి బయటకు రావడంతో జోగి రమేష్ లో ఆందోళన ప్రారంభం అయింది. అయితే ఇప్పుడు దేవుడి ఎదుట ప్రమాణాలతో బయటపడేందుకు జోగి రమేష్ ప్రయత్నిస్తున్నారు.ఉమ్మడి చిత్తూరు జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గం లో నకిలీ మద్యం డంప్ వెలుగులోకి వచ్చింది. ప్రభుత్వ నేతృత్వంలోనే ఎక్సైజ్ శాఖ అక్కడ డంపును పట్టుకుంది. దాంతో తంబళ్లపల్లి టిడిపి ఇన్చార్జ్‌కు సంబంధం ఉందన్న ఆరోపణలు వచ్చిన గంటల వ్యవధిలోనే హై కమాండ్ ఆయనపై సస్పెన్షన్ వేటు వేసింది. ఆ మరుసటి రోజు ఇబ్రహీంపట్నంలో సాక్షి మీడియా వేదికగా చేసుకుని నకిలీ మద్యం డంపును బయట ప్రపంచానికి చూపించారు జోగి రమేష్. అయితే అదంతా ఒక వ్యూహం ప్రకారం చేసిందంటూ నకిలీ మద్యం కేసులో ప్రధాన నిందితుడు బయట పెట్టడంతో ట్విస్ట్ మొదలైంది. అప్పటినుంచి జోగి రమేష్ హడావిడి ప్రారంభం అయింది.తనకు సన్నిహితుడు అద్దేపల్లి జనార్దన్ రావు అని జోగి రమేష్ మరిచిపోయారు. తిరిగి ఆయన ఎవరు అంటూ ప్రశ్నించారు. తంబళ్లపల్లె కల్తీ మద్యం కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న జనార్దన్ రావు డంపు బయటపడే సరికి ఆఫ్రికాలో ఉన్నారు. అయితే తన పేరు బయట పెట్టడాన్ని సహించుకోలేక ఆయన తనకు తాను లొంగిపోయేందుకు వచ్చారు. గన్నవరం ఎయిర్పోర్ట్ లో ఆయనను పోలీసులు



అదుపులోకి తీసుకున్నారు. అయితే కల్తీ మద్యం తనతో తయారు చేయించి.. ఇప్పుడు వారు పక్కకు తప్పుకొని తనను కేసుల్లో ఇరికించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు జనార్దన్ రావు. ఒక సెల్ఫీ వీడియో కూడా విడుదల చేశారు. వైసీపీ హయాంలో జోగి రమేష్ ప్రోత్సాహంతో ఇబ్రహీంపట్నంలో నకిలీ మద్యం చేసిన విషయాన్ని కూడా వెల్లడించారు. ఇప్పుడు కూడా తంబళ్లపల్లెలో మద్యం తయారు చేయించి.. చంద్రబాబుతో పాటు లోకేష్ కు చెడ్డ పేరు తేవాలన్నదే ప్లాన్ అని బయటకు వెల్లడించారు అద్దేపల్లి జనార్దన్ రావు.ఈ కేసులో ఇప్పుడు ప్రధాన నిందితుడిగా మాజీ మంత్రి జోగి రమేష్ మారిపోయే అవకాశం ఉంది. అప్పటి నుంచి తనకు ఆ అద్దేపల్లి జనార్దన్ రావు ఎవరో తెలియదు అంటూ చెప్పుకొస్తున్నారు. కానీ అద్దేపల్లి జనార్దన్ రావు మనవాడే అని స్వయంగా జోగి రమేష్ చేసిన వ్యాఖ్యలు.. చాలా సందర్భాల్లో ఆయనతో సన్నిహితంగా ఉన్న ఫోటోలు వెలుగులోకి వచ్చాయి. అయినా సరే తనకు జనార్దన్ రావు తో సంబంధం లేదని.. దుర్గామాత వద్ద ప్రమాణం చేస్తానని చెప్పి ఈరోజు విజయవాడ వచ్చారు. తనకు సంబంధం లేదని ప్రమాణం చేశారు. తన సవాల్ ను చంద్రబాబు, లోకేష్ స్వీకరించలేదని చెప్పుకొచ్చారు. కానీ ఇప్పటికే నకిలీ మద్యం వ్యవహారంలో జోగి రమేష్ పాత్రను పోలీసులు పూర్తిస్థాయిలో అద్దేపల్లి జనార్దన్ రావు నుంచి సేకరించినట్లు తెలుస్తోంది. తన అరెస్టు తప్పదన్న భయంతోనే జోగి రమేష్ ఇలా ప్రమాణాల పాటు పట్టినట్లు ప్రచారం సాగుతోంది.

## బ్యాంకుల ప్రారంభానికి తుఫాను అడ్డంకి

**గుంటూరు :** భారీ తుఫాన్ ఏపీని భయపెడుతోంది. ప్రచండ వాయుగుండం తీరానికి దగ్గరవుతోంది. 13 కిలోమీటర్ల వేగంతో తీరం వైపు దూసుకొస్తోంది. వాయుగుండం ప్రభావంతో ఏపీవ్యాప్తంగా వర్షాలు ప్రారంభం అయ్యాయి. శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు భారీ వర్షాలు దంచి కొడుతున్నాయి. ఏపీ ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. అన్ని జిల్లాలను అప్రమత్తం చేసింది. అయితే కీలకమైన కొన్ని కార్యక్రమాలను వాయిదా వేసింది ఏపీ ప్రభుత్వం. ముఖ్యంగా అమరావతి రాజధానిలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఒక కార్యక్రమం వాయిదా పడడం కాస్త ఇబ్బందికరమే. ఇప్పటివరకు అమరావతిలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున నిర్మాణాలు ప్రారంభం అయ్యాయి. కేంద్ర ప్రభుత్వం ప్రారంభిస్తుందనగా తుఫాను ప్రభావంతో కార్యక్రమం నిలిచిపోయింది.అమరావతి రాజధాని లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నాలుగు ఎకరాల స్థలంలో ప్రధాన కార్యాలయం నిర్మాణానికి ముందుకు వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం వద్ద 12 కోట్ల రూపాయలకు భూమిని కొనుగోలు చేసింది. మరోవైపు ప్రధానమైన 12 బ్యాంకులు తమ ప్రాంతీయ కార్యాలయ భవనాలను ఒకే చోట నిర్మాణం చేపట్టాలని భావించాయి. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సమక్షంలో శంకుస్థాపన పనులు ప్రారంభమయ్యేలా చూడాలని అనుకున్నాయి. ఇది ఒక విధంగా చెప్పాలంటే కేంద్ర ప్రభుత్వం అమరావతి రాజధానికి పూర్తిగా భరోసా ఇచ్చినట్టు అవుతుంది. బ్యాంకు కార్యాలయాలు అంటే కేంద్ర ప్రభుత్వ పరిధిలో పనిచేస్తాయి. అందునా రిజర్వ్ బ్యాంకు అమరావతిలో భవన నిర్మాణానికి దిగిందంటే.. ఇక రాజధానిని ఎవరు కదిలించలేరన్న ధీమా వచ్చేది. ఈ బ్యాంకుల ద్వారా అమరావతికి తమ మద్దతు సంపూర్ణ స్థాయిలో ఉందని కేంద్రం సంకేతాలు పంపింది. అయితే తుఫాను పుణ్యమా అని ఈ కార్యక్రమం వాయిదా పడింది.అమరావతిలో రిజర్వు బ్యాంకు తో పాటు 12 ప్రధాన బ్యాంకుల కార్యాలయాల నిర్మాణం పనులను వేడుకగా ప్రారంభించి సరికొత్తగా సంకేతాలు పంపాలని చూసింది కేంద్ర ప్రభుత్వం. ఇది పూర్తిగా కేంద్రం ఆధీనంలో జరుగుతున్న కార్యక్రమం. కానీ అమరావతికి చంద్రబాబు సర్కార్ ఎనలేని ప్రాధాన్యమిస్తున్న దృష్ట్యా.. ఇప్పటికీ అమరావతిపై వైసీపీ విషం చిమ్ముతూనే ఉంది. దాని దూకుడుకు కళ్లెం వేయాలంటే కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు గా ఉన్న బ్యాంకింగ్ వ్యవస్థలను ప్రారంభించి.. సరైన సమాధానం చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. గాని దానికి తీవ్ర తుఫాను అడ్డంకిగా నిలిచింది.

## కాసరం రోడ్డుపై నిర్లక్ష్యంగా ముళ్ళపొదలు, సిమెంట్ దిమ్మెలు పట్టించుకోని పంచాయతీ, ఆర్ అండ్ బి అధికారులు

తొట్టంబేడు, రిపోర్టర్ బాబు(శుభోదయం న్యూస్):



తొట్టంబేడు మండలంలో ఆర్ అండ్ బి అధికారులు నిర్లక్ష్యానికి నిలువుటద్దంలా వ్యవహరిస్తున్నారు.రోడ్లకు రక్షణ కరువైంది దీని ఫలితంగా వాహనదారులు పలు ప్రమాదాలతో ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు.చియ్యవరం క్రాస్ రోడ్ మూడు రోడ్ల కూడలి వద్ద గ్రామాల పేర్ల తెలిపే సిమెంట్ దిమ్మె శిథిలమై ఉన్నది.అందువలన పలు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇక్కడ నుండి మొదలై రాంబట్లపల్లి, కాసరం, పిల్లమేడు గ్రామాల వరకు ఉన్న ఆర్ అండ్ బి రహదారిపై ముళ్లపొదలు రోడ్డుపైకి వచ్చి పూర్తిగా రోడ్డును ఆక్రమించి ఉన్నాయి.దీని ఫలితంగా పలు వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి.ద్విచక్ర వాహనదారులకు ముళ్లపొదలు తగిలి గాయాల పాలవుతున్నారు. పంచాయతీ అధికారులు కానీ, ఆర్ అండ్ బి అధికారులు కానీ ఈ రోడ్డుపై కన్నెత్తి చూడడం లేదు.వర్షాకాలం వస్తే ఈ సమస్య మరింత తీవ్రమవుతున్నది.గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం నిధులు విడుదల చేస్తున్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకువచ్చే విధంగా ఆర్ అండ్ బి అధికారులు, పంచాయతీ అధికారులు వ్యవహరిస్తున్నారు.ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని ఈ రహదారిపై ఉన్న ముళ్లపదలను తొలగించాలని, తుఫాన్ దాటికి ధ్వంసమైన రహదారులను మరమ్మత్తులు చేయాలని ఈ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## మొంథా తుఫాన్‌పై గోపాలపురం ఎమ్మెల్యేకు సూచనలు చేసిన మంత్రి నారా లోకేష్

ఏలూరు జిల్లా గోపాలపురం(శుభోదయం న్యూస్):






గోపాలపురం ప్రణాళికాబద్ధంగా చర్యలు ప్రారంభించారు. ప్రతి క్షణం ప్రజల సురక్షి త్యం కోసం ఆలోచిస్తూ వారితో పలు మార్లు కాన్ఫరెన్స్ కాల్స్ నిర్వహించి అవసరమైన సదుపాయాలను సమకూర్చారు. తుఫాన్ ప్రభావం పెరిగిన సమయంలో, పసిపిల్లలు నుంచి వృద్ధులు వరకు ప్రతి ఒక్కరి క్షేమం కోసం ఆయన స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించారు. ప్రత్యేక వసతుల్లో చిన్నారులను చేర్పించడం,ద్వారకా తిరుమల ఆలయం నుంచి ఆహారం అందించడం లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించడం అన్నింటినీ స్వయంగా పర్యవేక్షించారు. ఎర్ర కాలువ గట్టుల దగ్గరుండి పరిశీలిస్తూ, అధికారులు, సిబ్బందికి ధైర్యం చెప్పుతూ, ఒక్క క్షణం కూడా విశ్రాంతి లేకుండా పనిచేసిన ఆయనలో కనిపించింది నిజమైన ప్రజాసేవా స్ఫూర్తి.ఇదే మా ఎమ్మెల్యే! కష్టసమయంలో పక్కన నిలబడి భరోసా ఇచ్చే నాయకుడు ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఉంటేనే ప్రజాస్వామ్యం బలపడుతుంది. అని గోపాలపురం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మొంథా' తుఫాన్ ను ఎదుర్కొనేందుకు యంత్రాంగం సిద్ధంకండి

-మొదటిపేజీ తరువాయి

సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం ఆస్తి, ప్రాణ నష్టాలకు ఆస్కారం లేకుండా ముందస్తు జాగ్రత్త చర్యలను, సహాయక చర్యలను వేగవంతం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారన్నారు. జిల్లాలో ఇప్పటికే తాడిచెట్టు పడి ఒక మహిళ మరణించడం దురదృష్టకరమన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ప్రకృతి విపత్తుల పట్ల వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో స్వయంగా పర్యవేక్షిస్తూ నష్టాలు తీవ్రతను తగ్గించడంలో ముఖ్యమంత్రి వర్యులకు ఎంతో అనుభవం ఉందని, హుదూద్ వంటి పలు తుఫానుల ద్వారా గడించారన్నారు. అదే స్ఫూర్తితో తుఫాన్ తీవ్రత వల్ల జరిగే నష్టాలను పూర్తిగా నివారించి ప్రభుత్వానికి మంచిపేరు తేవాలన్నారు. పూరి గుడిసెలు, పక్కా గృహాలు సముద్ర తీరానికి ఒక కిలోమీటర్ పరిధిలో నివాసముంటున్న వారందరినీ పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. చాలామంది అవగాహన లేని కారణంగా ఇల్లు విడిచి బయటకు రావడానికి ఇష్టపడరని, అయినప్పటికీ వారి యోగక్షేమాలను కోరుతూ బలవంతంగానైనా తరలించాలన్నారు. మొంథా తుఫాను నేటి (మంగళవారం) సాయంత్రం 5 గంటలు రాత్రి 10 గంటల మధ్య రాజోలు సమీప ప్రాంతంలో తీరాన్ని దాటే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ వెల్లడించినట్లు మంత్రివర్యులు తెలిపారు. జిల్లా ప్రజానీకానికి టైం టు టైం వరద హెచ్చరికల సమాచారాన్ని అందిస్తూ... అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ఈదురుగాలుల తీవ్రత క్రమంగా పెరుగుతోందని ప్రజలు అప్రమత్తం కావాలన్నారు. అందరినీ పునరావాస కేంద్రాలకు తీసుకువచ్చి రేపు సాయంత్రం వరకు పునరావస కేంద్రాలలో ఆశ్రయం కల్పించి రాత్రి భోజనం అనంతరం తిరిగి ప్రభుత్వం ప్రకటించిన రూ 3 వేల ఆర్థిక సహాయాన్ని, మత్స్యకార నిర్వాసితులకు ఉచితంగా 25 కేజీల బియ్యాన్ని అందించి ఇంటికి బాధితులను పంపించాలన్నారు. ప్రత్యేక అధికారులు జిల్లా కలెక్టర్ సూచనలతో జనరేటర్లు అవసరమైన చోట ఏర్పాటు చేసుకొని వాటికి అవసరమైన డీజిల్ ను కూడా సరఫరా చేస్తామని తెలిపారు. ఎవరికి ఇబ్బంది లేకుండా సహాయక చర్యలు చేపట్టాలన్నారు జిల్లాలో నిరాశ్రయులైన వారందరికీ ఆర్థిక సహాయం అందించాలన్నారు. తుఫాన్ అనంతరం రోడ్లపై పడిపోయిన చెట్లు తొలగిస్తూ రాకపోకలు, అదేవిధంగా నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు నెలకొల్పి విద్యుత్తు సరఫరాను పునరుద్ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్లమెంట్ సభ్యులు జి హరీష్ మాధుర్, స్థానిక శాసనసభ్యులు అయితా బత్తుల ఆనందరావు, ముమ్మిడివరం శాసనస భ్యులు దాట్ల సుబ్బరాజు, జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి, డిఆర్ఓ కే.మాధవి, ఆర్ అండ్ బి, ఆర్ డబ్ల్యు ఎస్, అగ్నిమాపక విపత్తుల స్పందన, పంచాయతీరాజ్ విభాగాల అధికారులు, ఇంజనీర్లు పాల్గొన్నారు తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటన డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను మంత్రి అచ్చెన్నాయుడు విస్తృతంగా పర్యటించారు. అమలాపురం పరిసర ప్రాంతాల్లో తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉండటంతో, మంత్రి స్వయంగా అక్కడి పరిస్థితులను సమీక్షించారు. ఓడరేవు పునరావాస కేంద్రాలను ప్రత్యక్షంగా పరిశీలించిన మంత్రి, అక్కడ ఉన్న ప్రజలతో స్వయంగా మాట్లాడి ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. ప్రజలు ఎవ్వరూ ఆందోళన చెందవలసిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. పునరావాస శిబిరాల్లో తాగునీరు, భోజనం, వైద్య సదుపాయాలు సమృద్ధిగా ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రజల అవసరాలపై నిరంతరం మానిటరింగ్ జరుగుతోంది అని చెప్పారు. మొంథా తుఫాన్ ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయడం అత్యవసరం. పునరావాస కేంద్రాల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించాను అని మంత్రి తెలిపారు.

# నూజివీడులో తుఫాన్ పరిస్థితిపై మంత్రి కొలుసు పార్థసారధి సమీక్ష

ఏలూరు జిల్లా, ప్రతినిధి ప్రసాద్ (శుభోదయం న్యూస్):


ఏలూరు జిల్లా నూజివీడు తుఫాను సహాయక కార్యక్రమాలలో ప్రభుత్వ ప్రతిష్ట ఇనుమడింపచేసేలా అధికార యంత్రాంగం పనిచేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి అధికారులను ఆదేశించారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం సమావేశపు హాలులో మంగళవారం సాయంత్రం తుఫాన్ పరిస్థితి, సహాయక చర్యలపై అధికారులతో మంత్రి పార్థసారధి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ మొంథా తుఫాను మంగళవారం రాత్రికి తీరం దాటే అవకాశం ఉందని, ఆ సమయంలో గంటకు 100 నుండి 110 కిలోమీటర్ల వేగంతో పెను గాలులతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. జిల్లాలో భారీ వర్షాల కారణంగా ముంపు ప్రమాదం ఉన్న ప్రతీ ప్రాంతంలోని ప్రజలను వెంటనే తుఫాన్ పునరావాస కేంద్రాలకు తరలించాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను తుఫాన్ పునరావాస కేంద్రాలకు తరలించాలని, వారికి నాణ్యమైన భోజనం, వసతి అందించేలా చర్యలు తీసుకోవాని మంత్రి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తుఫాన్ ప్రభావం అధికంగా ఉండే గ్రామాలపై అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ఎక్కడా ఎటువంటి ఆస్థి, ప్రాణ నష్టాలు కలగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. తుఫాన్ ప్రమాదం అనంతరం ప్రజలకు అందించే సహాయక చర్యలలో



ఎటువంటి లోపాలు లేకుండా ప్రభుత్వ ప్రతిష్టను పెంచే విధంగా అధికారులు పనిచేయాలని, సహాయక కార్యక్రమాలలో నిర్లక్ష్యం చేసే అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తుఫాన్ కారణంగా జరిగిన పంట నష్టం అంచనాలను అధికారులు తుఫాన్ అనంతరం రూపొందించాలన్నారు. తుఫాన్ అనంతరం వరద నీటిలో మునిగిన పంటను పరిరక్షణకు తీసుకోవలసిన చర్యలు రైతులకు తెలియజేయాలని వ్యవసాయ, ఉద్యానవన శాఖాధికారులను మంత్రి ఆదేశించారు. వరద నీరు వాగులు, డ్రైన్లలో నిలిచిపోకుండా డ్రైన్లలో చెత్తను వెంటనే తొలగించాలన్నారు. తుఫాన్ సమయంలో పెను గాలులు వీచే అవకాశం ఉన్నందున ఆ గాలులకు కూలిన చెట్లను వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని, తెగిన విద్యుత్ వైర్ల కారణంగా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కూలిన విద్యుత్ స్తంభాల స్థానే కొత్త స్తంబాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. తుఫాన్ సమయంలో ప్రజలు ఇల్లు వదిలి బయటకు రావద్దని విజ్ఞప్తి చేశారు.

# వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి





శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్):

మొంథా తుఫాన్ నేపథ్యంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సుడిగాలి పర్యటన చేశారు. నియోజకవర్గంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన తలెత్తకుండా అధికారులను అప్రమత్తం చేసి నాయకులను ప్రజలకు అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందించాలని సూచించారు.ఈ సందర్భంగా శ్రీకాళహస్తి మండలంలోని ముళ్ళపూడి ఎస్టీ కాలనీ దొమ్మరపాలెం, కాసారం రోడ్డులోని వాగును స్థానిక నాయకులు,అధికారులతో కలిసి పర్యటించి తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అత్యవసర సమయాల్లో తప్ప బయటకు రావద్దని తెలియపరిచారు. తుఫాన్ తీవ్రత ఎక్కువైతే అధికారులు సూచించిన వెంటనే పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని అక్కడ అన్ని వసతులు ప్రభుత్వం కల్పిస్తుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంగినేని .చెంచయ్య నాయుడు, అధికారులు పలువురు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మెంథా తుఫాన్ పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలి

**నాయకులు, అధికారులతో ఎమ్మెల్యే బొజ్జల టెలీకాన్ఫరెన్స్**

శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు(శుభోదయం న్యూస్):





తుఫాన్ పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బజ్జల వెంకట సుధీర్ రెడ్డి టెలికాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ప్రతి రెండు గంటలకు ఒకసారి రివ్యూ అవసరమైతే లోతట్టు ప్రాంత ప్రజలను పునరావాసాలకు తరలించాలని చూసించారు.ప్రజా సమస్యలపై అంకితభావంతో పనిచేయాలని అన్నారు.భారత వాతావరణ శాఖ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి "మొంథా తుఫాన్ ఎఫెక్ట్" సూచించిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అధికారి యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని తెలిపారు.శ్రీకాళహస్తి నియోజకవర్గంలో తుఫాను పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనే అంశంపై ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి కూటమి నాయకులు, అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి తుఫాన్ పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని దిశా నిర్దేశం చేశారు.ప్రతి రెండు గంటలకు ఒకసారి టెలికాన్ఫరెన్స్ లో పాల్గొంటూ తుఫాన్ ప్రభావంతో నియోజకవర్గంలో ఉన్న పరిస్థితులను ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు.వర్షం పెరిగి వరదలు వచ్చే పరిస్థితి ఏర్పడితే వెంటనే లోతట్టు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులకు సూచించారు.ప్రజలకి ఎవరి కైనా అత్యవసర సహాయం కావాల్సి వస్తే శ్రీకాళహస్తి ఆర్డిఓ ఆఫీస్ టోల్ ఫ్రీ నెంబర్ 8555003504 నెంబర్ కు కాల్ చేయాలని ప్రజలకు తెలియజేయమని కూటమి నాయకులకు అధికారులకు తెలిపారు. ఏర్పేడు మండలంలోని నేరి గ్రామపంచాయతీలో చిన్న తంబి అనే గిరిజన యువకుడి ఇల్లు వర్షానికి పూర్తిగా కూలిపోయిందని అలాగే నాగరాజు అనే మరో గిరిజనుడి ఇంటి గోడలు కూలిపోయాయని పంచాయతీ పంచాయితీ కార్యదర్శి వెంకట ముని తెలుపగా వెంటనే వారిని పునరావాస కేంద్రానికి తరలించమని ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందేలా చూస్తామని సుధీర్ రెడ్డి తెలిపారు.నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లోని ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులను గ్రామాల్లో, లోతట్టు ప్రాంతాల్లో ఉన్న పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ తనకు తెలియజేయాలని అవసరమైతే ప్రజలను పునరావస్తు కేంద్రాలకు తరలించే విధంగా అధికారులు నాయకులు పనిచేయాలన్నారు.ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ప్రజా సమస్యలపై అంకితం భావంతో పనిచేస్తూ అధికార యంత్రాంగాన్ని పరుగులు పెట్టిస్తూ ప్రజా నాయకుడిగా ప్రజల ప్రశంసలు పొందుతున్నారు.

## షెడ్ నెట్ హౌస్ ను పరిశీలించిన డి ఆర్ డి ఎ డి పి ఎల్ హెచ్ రామ్మోహన్.

తనకల్లు ,రిపోర్టర్ రవీంద్ర(శుభోదయం న్యూస్):



తనకల్లు మండలం దు గినేపల్లి శంకర్ రైతు షేడ్ నెట్ ను జిల్లా డి ఆర్ డి ఏ డిపి ఎల్ హెచ్ రామ్మోహన్ పరిశీలించారు. రవీంద్ర డైరెక్టర్ భాగ్యలక్ష్మి డైరెక్టర్ శివ డైరెక్టర్ ప్రకాష్ రావు అడ్వైజర్ ఊతప్ప సీనియర్ ప్రోగ్రామ్ మేనేజర్ ఆదినారాయణ స్టేట్ కోఆర్డినేటర్ ఏసి వెంకటనారాయణ ఏపిఎం రమణ. ఏపీఎం జయంతి వృత్తి సమస్త గోపీనాథ్ కేతి సమస్త ప్రతినిధి విజయ్... చూడడం జరిగింది స్టేట్ నెట్ పంటల వల్ల లాభాల గురించి షెడ్ ద్వారా పంటలు దిగుబడి గురించి వివరంగా రైతుకు వివరించడం జరిగింది కీరదోస పంట రైతు వేయడం జరిగింది తరువాత తనకల్లు నందు చౌడేశ్వరి రైతు ఉత్పదల కంపెనీలకు చూడడం జరిగింది ఇన్పుట్ షాప్ గురించి తెలుసుకోవడం జరిగింది.. అధ్యక్షులు సరోజమ్మ సీసీ బాబ్జాన్.. సీసీ లు ప్రవీణ్.. నాగార్జున.. జహర్. చంద్రారెడ్డి హాజరు కావడం జరిగింది

## జంగారెడ్డిగూడెం పట్టణం మరియు మండల వ్యాప్తంగా అప్రమత్తమైన వివిధ శాఖల అధికారులు

ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం,రిపోర్టర్ కిషోర్ బాబు(శుభోదయం న్యూస్):



జంగారెడ్డిగూడెం మొంథా తుఫాన్ నేపథ్యంలో సుమారు 25 నుంచి 35 కిలోమీటర్ల దూరంలో తీరాన్ని దాటే క్రమంలో అప్రమత్తమైన అధికారులు..బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుపాను తీరాన్ని తాకినుంది.పూర్తిగా తీరం దాటేందుకు 2 నుంచి 3గంటల సమయం పట్టే అవకాశం ఉంది.కాకినాడ సమీపంలోని రాజోలు– అల్లవరం మధ్య తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు అంచనా ప్రజల రక్షణ దృష్ట్య ముందస్తు చర్యలలో భాగంగా పట్టణంలో,డీఎస్పీ, సీఐ, స్ ఐ, మున్సిపల్ కమిషనర్,ఉన్న మద్యం దుకాణాలను, మరియు ఇతరేతర దుకాణాలను మూసివేసిన అధికారులు,ఏ అత్యవసర సమయములో అయినా 112 కి డయల్ చేయడం ద్వారా ప్రజల రక్షణలో భాగంగా అప్రమత్తమైన పోలీసు యంత్రాంగం మరియు రెవెన్యూ యంత్రాంగం ఉంటుందని తెలియజేశారు.

## మొంథా తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండండి గాలి మురళి నాయుడు

శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్):



నియోజకవర్గ శాసన సభ్యులు బొజ్జల.వెంకటసుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు తొట్టంబేడు మండల పరిధిలో గ్రామాల్లోని రైతులు మొంథా తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలని, పొలాల దగ్గరికి, కరెంటు ట్రాన్సఫర్ల దగ్గరకు చెట్ల కిందకు వెళ్లకుండా ఉండాలని అలాగే తొట్టంబేడు మండలంలో తెలుగు గంగ కాలవలో నీటి ఉధృతి ఎక్కువగా ఉండడంతో విద్యార్థినీ,విద్యార్థుల తల్లిదండ్రులు వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని,వాహన దారులు జాగ్రత్తగా ఉండాలని,సచివాలయంలోని అధికారులందరూ సమస్యలు ఎక్కడ ఉన్న మండల రెవెన్యూ ఆఫీసర్ వారికి మండల ప్రజా పరిషత్ అధికారులకు తెలియజేయాలని గ్రామాలలో ఉండేటటువంటి నాయకులు,మండల నాయకులకు గ్రామాలలో జరిగే సమస్యలను ఎప్పటికప్పుడు తెలియజేయాలని,మండల మాజీ అధ్యక్షులు టిడిపి సీనియర్ నాయకులు గాలి మురళి నాయుడు కోరారు.

## తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన ఎంపీడీవో సురేంద్రనాథ్

తొట్టంబేడు, రిపోర్టర్ బాబు(శుభోదయం న్యూస్):



మండలంలోని మొంథా తుఫాను ప్రభావిత ప్రాంతాలను మండల అభివృద్ధి అధికారి సురేంద్రనాథ్ పలు గ్రామాలు వెళ్లి పరిశీలించడం జరిగింది. వర్షపు నీరు ప్రవాహం వల్ల గండి పడ్డ ఆర్ అండ్ బి రోడ్డు కంచనపల్లి హరిజనవాడ నాగాలమ్మ పుట్ట దగ్గర వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడినందున గండిపడ్డ రోడ్డును ఎం.పి.డి.ఓ పి. సురేంద్రనాథ్ పరిశీలించడమైనది. అక్కడ నుండే ఆర్ అండ్ బి అధికారులకు ఫోన్ చేసి తగు చర్యలు చేపట్ట వలసినదిగా తెలియజేయడమైనది. వెంటనే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని పంచాయితీ కార్యదర్శులు శివశంకర్ రెడ్డి ,హరిబాబు లకు సూచించారు.అలాగే కంచనపల్లి మరియు బోనుపల్లి హరిజనవాడ గ్రామాలను సందర్శించి రోడ్లు,పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. తదనంతరం చిట్టత్తూరు రోడ్డు పై ప్రవహిస్తున్న వరద ను పరిశీలిచారు.

# రంపచోడవరం కేంద్రంగా ఏజెన్సీ జిల్లా ప్రకటించాలి

**ఆదివాసి గిరిజన సంఘం**

చింతూరు మండలం, రిపోర్టర్ బి.దిలీప్

(శుభోదయం న్యూస్):

రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేస్తున్న జిల్లాలలో రంపచోడవరం కేంద్రంగా ఏజెన్సీ జిల్లాను ఏర్పాటు చేయాలని గిరిజన సంఘం జిల్లా నాయకులు సీసం సురేష్ డిమాండ్ చేశారు మంగళవారం నాడు చింతూరు మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో సిసం సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా జిల్లాలు ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించిందని రంపచోడవరం చింతూరు పోలవరం ఏజెన్సీ మండలాలైన 14 మండలాల ప్రాంతాలను కలుపుతూ ఏజెన్సీ జిల్లాను ఏర్పాటు చేయాలని అన్నారు, పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో ఈ ప్రాంతమంతా నిర్వాసిత సమస్యలను తీవ్రంగా ఎదుర్కొనవలసి వస్తుందని ఈ ప్రాంత సమస్యల పరిష్కారానికి జిల్లా కేంద్రమైన పాడేరుకు వెళ్లాలి అంటే సుదీర్ఘ ప్రయాణంతో పాటు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని గత ఎన్నికల సందర్భంలో కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి గారు రంపచోడవరం ఏజెన్సీ ప్రజలకు జిల్లా ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ ప్రాంత ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకుని ఏజెన్సీ ప్రాంత ఆదివాసీలకు హక్కులు పటిష్టంగా



అమలు జరగాలంటే రంపచోడవరం కేంద్రంగా జిల్లా ఏర్పాటుతోనే సాధ్యమవుతుందని ప్రభుత్వం జిల్లా ఏర్పాటుకు కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు,ఈ ప్రాంత అభివృద్ధికి జిల్లా కేంద్రంతోనే సాధ్యమవుతుందని ప్రభుత్వం ఆ దిశగా జిల్లా కేంద్రాన్ని ప్రకటించి ఈ ప్రాంత ప్రజానీకానికి న్యాయం చేయాలని కోరారు ఈ సమావేశంలో చింతూరు మండల కార్యదర్శి మెట్టు రాజయ్య,తుమ్మల ఎంపిటిసి, వేక రాజ్ కుమార్,గిరిజన సంఘం నాయకులు సోడే సాయి లక్ష్మణ్ నాగార్జున్, మడివి,రామారావు తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారాపై బైండవర్ కేసులు

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్(శుభోదయం న్యూస్):



డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఏలూరు శ్రీమతి.శ్రీలత మేడం, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఏలూరు శ్రీ. కె.వి. యన్.ప్రభు కుమార్ డి పి ఈ ఓ ఏలూరు జిల్లా శ్రీ.ఆవులయ్య ఆదేశాలు ప్రకారము చింతలపూడి స్టేషన్ అధికారులు మరియు సిబ్బంది కలిసి ఎక్సైజ్ నేరములు కొరకు చింతలపూడి మండలం నాగిరెడ్డి గూడెం గ్రామము లో దాడులు నిర్వహించగా పాత నాటు సారాయి కేసులలో నిందితురాలు గా ఉన్న దేశావతు సావిత్రి అను మహిళ ను 129 బి ఎన్ ఎస్ ఎస్ చట్టం ప్రకారం మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ తహసీల్దార్ చింతలపూడి వారి ఎదుట హాజరు పరచగా తహసీల్దార్ వారు బైండ్ ఓవర్ బాండ్ విధించారు ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్. ఐ.లు అబ్దుల్ ఖలీల్ పాల్గొన్నారని చింతలపూడి ఎక్సైజ్. సి.ఐ అయిన పి.అశోక్ తెలియజేశారు

## నలమల అడవి అందాల నడుమ ప్రకృతి సోయాగాల పాలంక జలపాతం

ఎర్రగొండపాలెం మండల, రిపోర్టర్ నారాయణ

(శుభోదయం న్యూస్)



దట్టమైన పచ్చని నల్లమల అడవి అందలనడుమ ప్రకృతి సోయగాలతో ఆకట్టుకునే జలపాతం పాలుట్ల పాలంక జలపాతం , ఈజలపాతం ప్రకృతి సోయగాలలో ఒకటి, ఇది యర్రగొండపాలెం మండల కేంద్రానికి 40 కి.మీ దూరంలో పాలుట్లకు దాపులో నెలకొని ఉన్న చారిత్రక పాలంకస్వామీ ఆలయం దగ్గర ఇది ఎత్తైన కొండల నుండి నీరు కిందకి దూసుకుని వచ్చే అందమైన దృశ్యం ఈజలపాతం ఈ జలంపాతం అందాలు చూస్తే మాత్రం మైమరచి పోవాల్సిందే ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఈ జలపాతం ప్రకృతి సోయగాలతో కట్టిపడేసే అద్భుతం నలమలలో అత్యంత ఎత్తయిన పాలంక జలపాతం ఇది దాదాపుగా 400 అడుగుల ఎత్తునుంచి జాలువారుతుంది ఎగువనుంచి వస్తున్న ప్రవాహంతో పాలనురుగుతో కూడి పొగమంచులను తలపిస్తూ ఆదిగువన కొలువు దీరిన పాలంక వీరభద్రుడిని అభిషేకిస్తూ సాగే గుండం ఈ జలపాతం, ఎడాదికి ఒకమారుజరిగే పాలంక తిరునాళ్ళు భక్తులతో కిటకిట లాడుతుంది ఈ జలపాతంలో తడిసి ముద్దవ్వండం కోసమే భక్తులు తరలి వస్తారు దాంతో పర్యటకులను ఈ జలపాతం ఎంతగానో ఆకట్టుకుంటాయి. నలమల అడవిలోని ఈ పాలంక జలపాతం ప్రకృతి సౌందర్యానికి నిదర్శనంగా నిలుస్తాయి... యర్రగొండపాలెం నుంచి పాలుట్లకు రహదారిని నిర్మించి అడవిలోని ఈ ప్రాంతాన్ని ప్రర్యటకంగా అభివృద్ధి చెయాలని ప్రకృతి ప్రేమికులు పాలంక వీరబద్రస్వామీ భక్తులు పాలుట్ల పంచాయితీ గిరిజనులు కోరుతున్నారు ....

# విద్యుత్ తీగలు ట్రాన్స్ ఫార్మర్లు స్తంభాలు వద్దకు వెళ్ళకండి

**సి బెళగల్ విద్యుత్ శాఖ**

కర్నూలు జిల్లా, స్టాఫ్ రిపోర్టర్ పి నాగరత్నం

(శుభోదయం న్యూస్):

కర్నూలు జిల్లా సి బెళగల్ మండలం వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం రాబోయే రెండు రోజులలో తుఫాన్ ప్రభావం ఉండే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో బలమైన గాలులు, భారీ వర్షాలు సంభవించవచ్చునని భావించి సి బెళగల్ విద్యుత్ శాఖ ప్రజలకు ముందస్తు హెచ్చరిక జారీ చేసింది. తుఫాన్ సమయంలో విద్యుత్ లైన్లు, స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్లు దెబ్బతినే అవకాశం ఉన్నందున విద్యుత్ సరఫరాలో తాత్కాలిక అంతరాయాలు కలగవచ్చు. ప్రజలు ఈ సమయంలో విద్యుత్ స్తంభాలు, తీగలు లేదా ట్రాన్స్ ఫార్మర్ల సమీపంలోకి వెళ్లకూడదు వర్షం పడే సమయంలో విద్యుత్ తీగలను స్తంభాలను తాకరాదు, ఎక్కడైనా తీగలు తెగి పడినట్లు గమనించినట్లయితే వాటిని తాకకుండా వెంటనే సి బెళగల్ విద్యుత్ కార్యాలయానికి (9440813365) సమాచారం ఇవ్వవలసిందిగా కోరుతున్నాం. మొబైల్ ఫోన్లు బ్యాటరీ టామ్లను ముందుగానే ఛార్జ్ ఉంచుకోవాలి. తుఫాన్ ప్రభావం సమయంలో అవసరమైతే ప్రజల భద్రత కోసం విద్యుత్ సరఫరా తాత్కాలికంగా నిలిపివేయబడవచ్చు.



విద్యుత్ శాఖ సిబ్బంది ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తూ, తుఫాన్ తగ్గిన వెంటనే మరమ్మతు పనులు చేపట్టి విద్యుత్ సరఫరా పునరుద్ధరించడానికి సిద్ధంగా ఉన్నారు. ప్రజలు సహకరించవలసిందిగా సి బెళగల్ విద్యుత్ శాఖ అధికారి అసిస్టెంట్ ఇంజనీర్, ఎం సుకుమార్ విజ్ఞప్తి చేశారు.

# రోడ్డుపై కూలిన భారీ వృక్షం







నెల్లూరు జిల్లా, ప్రతినిధి శ్రీనివాసులు

(శుభోదయం న్యూస్):

పొదలకూరులో వారం రోజుల నుంచి కురుస్తున్న వర్షాల కారణంగా రైస్ మిల్ మెయిన్ రోడ్ సెంటర్లో ఉన్న ఒక భారీ వృక్షం రోడ్డుకు అడ్డంగా కూలింది ఈ సమయంలో వాహన చోధకులు ఎవరు లేని కారణంగా పెను ప్రమాదం తప్పింది ఈ కారణంగా రోడ్డుకి ఇరువైపులా భారీగా వాహనాలు ఆగిపోవడంతో ట్రాఫిక్ కు అంతరాయం కలిగింది వెంటనే అప్రమత్తమైన అధికార యంత్రాంగం వెంటనే స్పందించి రోడ్డుకు అడ్డంగానున్న వృక్షాన్ని తొలగించి ట్రాఫిక్ ను యదాతధంగా క్రమబద్ధీకరించిన ఎమ్మార్వో శివకృష్ణయ్య మరియు సిఐ శివరామకృష్ణారెడ్డి ఎస్సై. మహమ్మద్ అనీఫ్ లకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

# తహసిల్దార్ ఎంపీడీవో తుఫానుపై అధికారులతో సమీక్షా సమావేశం





నెల్లూరు జిల్లా, ప్రతినిధి శ్రీనివాసులు

(శుభోదయం న్యూస్):

సైదాపురం మండల తాహశి ల్దారు వారి కార్యాలయంలో మంగళవారం తుఫాను ప్రభావం పై అధికారులతో ఎమ్మార్వో సుభద్ర. ఎంపీడీవో రామ్మోహన్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి తుఫాను ప్రభావిత గ్రామాల వీఆర్వోలను అప్రమత్తం చేస్తూ కంట్రోల్ పాయింట్లకు తుఫాన్ ప్రభావిత సమాచారాన్ని అందించవలసినదిగా కోరినారు. సురక్షితం కానీ ప్రాంతాల ప్రజలను గుర్తించి సురక్షిత భవనాల్లో ఆశ్రయం పొందేలా చేయాలని ఈ సమావేశంలో సూచించినారు. సైదాపురం ఎస్.ఐ. కాంతి కుమార్ తురిమెర్ల దగ్గర ఉన్న పిన్నేరు వాగును పరిశీలించి వాహనాలు రాకపోకల నిలిపి వేస్తూ గట్టినిఘా ఏర్పాటు చేసినారు. మరియు చికవోలు కు మార్గంలోఉన్న రాజులు ఎరుగుంట పాలెం వద్ద ఉన్న వాగును పరిశీలించి ప్రజలకు తగు జాగ్రత్తలు తెలియజేసినారు.

## రోడ్లు పరిశీలించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు

కోడుమూరు నియోజకవర్గం(శుభోదయం న్యూస్):



సి బెళగల్ మండలం కంబదహాల్ గ్రామంలో రోడ్డు అద్వానంగా ఉంది అని ప్రమాదాలు జరుగుతున్నాయి అని సమాచారం తెలుసుకున్న కె డి సి సి బ్యాంక్ చైర్మన్ ఎం విష్ణువర్ధన్ రెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి వెంటనే వర్షం సైతం లెక్కచేయకుండా అధికారులతో కలిసి ఆ గ్రామానికి చేరుకొని ప్రజల తొ మాట్లాడారు. కంబదహాల్ నుండి సి బెళగల్ వరకు రోడ్డు మంజూరు అయ్యింది అని అతి త్వరలో పనులు మొదలు పెట్టండి అని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ ,ఆర్ అండ్ బి ఎస్ ఈ మహేశ్వర రెడ్డి మరియు మండల స్థాయి అధికారులు మరియు కంపధాహాల్ గ్రామ నాయకులు మాజీ ఎంపీటీసీ యాకోబు, భాస్కర్ ఎం ధనుంజయ మైనార్టీ నాయకులు దూద్ వలి,వివిధ గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రగడవరం వద్ద పామాయిల్ లారీ ప్రమాదం

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్(శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం గోదావరి ట్యాంకు దగ్గర ద్విచక్ర వాహన దారున్ని ఢీకొట్టిన పామాయిల్ లారీ కె యస్ రామవరం దగ్గర దొండపాటి వారిగూడెం కి చెందిన తడిగడప రాజారావు వారి భార్య చింతలపూడి హాస్పిటల్ కి వెళుతుండగా ఫామయిల్ హెవీ లోడ్ తో ఓవర్ స్పీడ్ గా వెళుతున్న 059779 అనే లారీ అతి వేగగం గా ద్విచక్ర వాహనాన్ని వెనుకనుండి డి కొట్టింది బైక్ పై ఉన్న భార్య భర్తల ఇద్దరికి కళ్ళు నుజ్జు నుజ్జు ఐయ్యిపోయి. వారి పరిస్థితి బాగా విశమం గా ఉంది పాదచారులు ఫోన్ చేస్తే స్పందించని 108 ప్రభుత్వ అంబులెన్స్ పరారీలో ఉన్న లారీ డ్రైవర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

## మొంథా తుఫాన్ ప్రభావంపై అధికారులతో సమీక్షించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్

ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్(శుభోదయం న్యూస్):



రాష్ట్రంలో దూసుకొస్తున్న మొంథా తుఫాన్ ప్రభావంపై చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్ మంగళవారం అనంతపురం నుండి అధికారులతో గ్రూప్ కాల్ లో సమీక్షించారు. రైతులకు, ప్రజానీకానికి ఎటువంటి నష్టం వాటిల్లకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతపురంలో జరుగుతున్న దళిత శాసనసభ్యుల కమిటీ సమావేశంలో పాల్గొనడానికి వెళ్లిన రోషన్ కుమార్ చింతలపూడి నియోజకవర్గంలో తుఫాన్ ప్రభావం ఏ మేరకు ఉంది? ఇక్కడ నెలకొన్న పరిస్థితులపై అనుక్షణం ఆరా తీస్తూ, అధికారులను అప్రమత్తం చేస్తున్నారు.అధికార యంత్రాంగం అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సహాయ, పునరావాస చర్యలలో ఏ విధమైన లోపం, జాప్యం ఉండరాదని ఆయన సూచించారు. సమీక్షలో వ్యవసాయ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు నియోజవర్గ మరియు మండల స్థాయి ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు

## మోంథా తుఫాన్‌పై సమీక్షించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్(శుభోదయం న్యూస్):



బంగాళాఖాతంలో ఏర్పడిన మోంథా తుఫాన్ నేపథ్యంలో నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు ఎటువంటి నష్టం జరగకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు సూచించారు.ఈ సందర్భంగా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి పిఓ , ఆర్డిఓ, అలాగే ఏడు మండలాల ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. తుఫాన్ ప్రభావం పడే ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలు, రక్షణ ఏర్పాట్లు, పునరావాస సన్నాహాలు వంటి అంశాలపై ఎమ్మెల్యే సమగ్ర సమీక్ష నిర్వహించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి, ప్రభుత్వ యంత్రాంగం ఇచ్చే సూచనలను పాటించాలని ఎమ్మెల్యే బాలరాజు సూచించారు. అవసరమైతే తక్షణ సహాయ చర్యలు చేపట్టేందుకు అన్ని విభాగాలు సిద్ధంగా ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు. అదేవిధంగా బర్రింకలపాడులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తుఫాన్‌కు సంబంధించిన కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయబడింది. ప్రజలు ఏవైనా అత్యవసర పరిస్థితుల కోసం టోల్ ఫ్రీ నంబర్ 9110362916 కు సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ముత్యాలపాడు ఎస్టి కాలనీలో నిల్వ నీటిని జెసిపి సాయంతో బయటికి పంపిస్తున్న అధికారులు

లింగసముద్రం కే సురేష్(శుభోదయం న్యూస్):



నెల్లూరు జిల్లా లింగసముద్రం మండలములోని ముత్యాలపాడు ఎస్టి కాలనీలో ఇళ్ల మధ్యలో వర్షానికి నిలబడి ఉన్న నీటిని జెసిబి ద్వారా సైడ్ కాలువలు తీసి నీటిని వెలుపలకు పంపటానికి ఏర్పాట్లు చేయించిచారు మరియు పునరావసు కేంద్రాలు కూడా పరిశీలించారు. పరిశీలించిన వారిలో ఎంపీడీవో కటా శ్రీనివాసరావు. ఎం ఈ ఓ 1 మాల్యాద్రి పంచాయతీ కార్యదర్శి రసూల్. వి ఆర్ ఒ బ్రహ్మయ్య మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## రాళ్లపాడు జలాశయం నుండి నీటిని విడుదల.

లింగసముద్రం కే సురేష్(శుభోదయం న్యూస్):



రాళ్లపాడు జలాశయం నాలుగు గేట్లు ఎత్తి నీటిని మన్నేటికి విడుదల చేస్తున్నారు నాలుగు గేట్లు ద్వారా పదివేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు మొంతా తుఫాను వల్ల కురుస్తున్న భారీ వర్షాలకు పైన వస్తున్నటువంటి ఇన్ఫ్లోవలన గేట్లు ఎత్తడం జరిగింది.

## తుఫాన్ బాధితులకు ఆహార పొట్లాలు పంపిణీ చేసిన టిడిపి నాయకులు

లింగసముద్రం కే సురేష్(శుభోదయం న్యూస్):



మొంతా తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరు నాగేశ్వరరావు ఆదేశాలతో మండల తెలుగు యువత మాజీ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నీలం బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో తిమ్మారెడ్డి పాలెం పంచాయతీ పరిధిలోని సింగరపాలెం లో ఉన్న పాముల కులస్తులకు ఆహార ప్యాకెట్లను అందజేశారు. మంగళవారం ఉదయం నుండి కురుస్తున్న భారీ వర్షాలకు ఇళ్లల్లో నుంచి బయటికి రాలేని పరిస్థితుల్లో ఉన్న వారికి ఆహార ప్యాకెట్లను తయారు చేయించి వీటిని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పూరి మెట్ల గురునాథం,టిడిపి నాయకులు నీలం బ్రహ్మారెడ్డి, తిమ్మారెడ్డి పాలెం టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు మల్యాద్రి, గనకనపల్లి బాల నారాయణ, షేక్ ఫరేష్, తదితరులు అందజేశారు.

## మొంథా తుఫాన్ నేపథ్యంలో అప్రమత్తం ఎస్సై మహమ్మద్ రఫీ.

సిద్ధవటం మండల, విలేకరి జాకీర్ హుస్సేన్(శుభోదయం న్యూస్):



మొంథా తుఫాన్ నేపథ్యంలో వంతాటిపల్లి, జ్యోతి, గొల్లపల్లి పి కొత్తపల్లి, తదితరగ్రామాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మండల ఎస్సై మహమ్మద్ రఫీ ఆ ప్రాంత ప్రజలకు మంగళవారం పలు సలహాలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఎస్సై మహమ్మద్ రఫీ స్థానిక పోలీస్ స్టేషన్లో మాట్లాడుతూమొంథా తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉందని వృద్ధులు ఎవరు బయట తిరుగు వద్దని రేకుల షెడ్లు, పూరి గుడిసెల్లో నివాసాలు ఉండవద్దని జ్యోతి గొల్లపల్లి, వంతాటిపల్లి, కొత్తపల్లి గ్రామాల్లో పర్యటించి ప్రజలకు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై సూచనలు అందించామని పంట పొలాల్లోకి వెళ్లేటప్పుడు జాగ్రత్తగా వెళ్లాలని తల్లిదండ్రులు చిన్నపిల్లల పట్ల జాగ్రత్త వహించి వాగులు వంకల వద్దకు వెళ్లకుండా చూడాలని తెలిపామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జంగారెడ్డిగూడెం మండలంలో పునరావాస కేంద్రాల ఏర్పాటు జడ్పిటిసి పోల్నాటి బాబ్జి పర్యటన





ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం, రిపోర్టర్ కిషోర్ బాబు(శుభోదయం న్యూస్):

జంగారెడ్డిగూడెం మండలం వేగవరం గ్రామంలోని మత్స్యకారుల కాలనీ సైతం పరిశీలించిన అధికారులు. మండలంలో ఐదు చోట్ల పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు.

తుఫాను ప్రభావానికి ఎవరైనా గురైతే తమకు సమాచారం ఇవ్వాలని అధికారులతో పాటు జడ్పిటిసి పోల్నాటి బాబ్జి, కోరారు. ఇప్పటికే లక్కవరం, పేరంపేట పునరావాస కేంద్రాలకు తుఫాను బాధితులను తరలించినట్లు తెలిపారు. ప్రభుత్వ యంత్రాంగం తుఫాన్ పరిస్థితులపై అప్రమత్తంగా ఉన్నట్లు తాసిల్దార్ స్లీవ్ జోజి, సీఐ సుభాష్, ఎంపీడీవో కృష్ణ ప్రసాద్, తెలియజేశారు. ప్రత్యేక అధికారి పర్యవేక్షణలో గ్రామాలలో కొన్ని ప్రాంతాలను పరిశీలన చేసినట్లు తెలిపారు. ప్రధానంగా పట్టణ పాలెం, లక్కవరం, మైసన్నగూడెం కాలవల వద్ద బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు.

# మొంథా తుపాను ఎదుర్కొనేందుకు అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలి

ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్ (శుభోదయం న్యూస్):



ఏలూరు, జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో మంగళవారం మొంథా తుఫాన్ ప్రభావితంపై ప్రభుత్వ ప్రిన్సిపల్ కార్యదర్శి, ఏలూరు తుఫాన్ పర్యవేక్షణ ప్రత్యేక అధికారి కాంతిలాల్ దండే, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి జిల్లా అధికారులతో శాఖలు వారీగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి కాంతిలాల్ దండే మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడ ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లాలో 2 లక్షలు 2 వేలు ఏకరాలు వరిపంట సాగులో ఉందని, ఒక వారం తరవాత గాని వరికోతలు ఉండవు గనుక వరిపంటలకు నష్టం ఏమీ ఉండదన్నారు. అలాగే మిగతా ఉద్యానవన, తదితర పంటలపై దృష్టి పెట్టాలన్నారు. అధికారులు తమ శాఖలద్వారా తుఫాన్ సహాయక చర్యలపై దృష్టి పెట్టాలన్నారు. తుఫాన్ తీరం దాటే సమయంపై ఖచ్చితమైన సమాచారం కోసం వాతావరణ శాఖ సూచనలను ప్రతి నిమిషం అనుసరించాలని అన్నారు. ప్రతి గ్రామ సచివాలయ స్థాయిలో సిబ్బంది అప్రమత్తత సూచనలు ఇవ్వాలని, ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ తక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. పునరావాస కేంద్రాలు మహిళలు, పిల్లలు, వృద్ధులు, దివ్యాంగులు తరలింపుపై ప్రత్యేక దృష్టి సారించాలని, అవసరమైన ఆహారం, త్రాగునీరు, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని అన్నారు. పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ మొంథా తుఫాన్ ఈరోజు రాత్రికి తీరం దాటే అవకాశం ఉన్నందున అధికారులందరూ మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. శాఖలు వారీగా అధికారులు ప్రస్తుత పరిస్థితిని అధ్యయనం చేసుకుని అందుకు అనుగుణంగా తదుపరి చర్యలు చేపట్టాలన్నారు. భారీ వర్షాలు కారణంగా ఇంకనూ ఎక్కడైనా పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయవలసి వస్తే అధికారులు అందుకు తగిన విధంగా ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. శిబిరాల వద్ద తాగునీరు, భోజన సౌకర్యం, పాలు, మెడికల్ క్యాంపు, శానిటేషన్ నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. తుఫాన్ కారణంగా రోడ్లపై చెట్లు పడిపోతే వాటిని తొలగించి రోడ్డు క్లియర్ చేయడానికి టీమ్స్ అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల వద్ద విద్యుత్తు అంతరాయం లేకుండా జనరేటర్లను సిద్ధం చేసుకోవాలన్నారు. కంట్రోల్ రూమ్ లో సిబ్బంది షిఫ్టులు వారీగా 24 గంటలు అప్రమత్తంతో విధులు నిర్వహించాలని, కంట్రోల్ రూమ్ కి అండ్ ప్రతి ఫోన్ కాల్ వివరాలను నమోదు చేసి, తదుపరి చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ వల్ల లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కడప ఆర్డీఓ జాన్ ఇర్విన్.

సిద్ధవటం మండలం, విలేకరి జాకీర్ హుస్సేన్(శుభోదయం న్యూస్):




మొంథా తుఫాన్ వల్ల లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కడప ఆర్డీఓ జాన్ ఇర్విన్ హెచ్చరించారు. మండలకేంద్రమైన సిద్దవటం పెన్నానదిలో నీటి మట్టాన్ని హై లెవల్ వంతెన పై నుంచి మంగళవారం కడప ఆర్డీఓ జాన్ ఇర్విన్ పరిశీలించారు. అలాగే పెన్నానది పరివాహక గ్రామమైన వంతాటిపల్లి బీసీ కాలనీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పెన్నానదిలో నీటి మట్టం పెరిగితే ముంపుకు గురయ్యే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సురక్షిత ప్రాంతాలకు వెళ్లేలా చర్యలు చేపట్టాలని తహసీల్దార్ ఆకుల తిరుమల బాబు కు సూచించారు. అలాగే పెన్నానదిలో నీటి మట్టం పెరిగే అవకాశం ఉందన్నారు. ఈదురు గాలులు బలంగా వీచినప్పుడు రేకుల షెడ్లు, పూరి గుడిసెల్లో నివాసం ఉన్నవారిని పునరావాస ప్రాంతాలకు తరలించాలన్నారు. పునరావాస కేంద్రాలలో భోజనం, నీటి వసతి, టాయిలెట్స్ సదుపాయం కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలను అధికారులందరూ తప్పకుండా పాటించి ప్రజలకు ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా జాగ్రత్త వహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆకుల తిరుమల బాబు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ ప్రసాద్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## మొంథా తుఫాను పై ప్రజలు జాగ్రత్తగా ఉండండి

దేవలూటి శంకర్, రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షులు...

శుభోదయం న్యూస్:



మొంథా తుఫాను పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షులు దేవలూటి శంకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా దేవలూటి శంకర్ మాట్లాడుతూ తుఫాను కారణంగా అధిక వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు జాగ్రత్త గా ఉండాలని తెలిపారు. గ్రామాలలో చెరువులు, నీటి కుంటలు, వాగులు వద్దకు చేపల వేటకు వెళ్లరాదని సూచించారు. ప్రజలు ఇళ్లలోనే సురక్షితంగా ఉండాలన్నారు. మొంథా తుపాన్ పూర్తయ్యే వరకు ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని ఆయన తెలిపారు.తుఫాను సమయంలో విద్యుత్ తీగలు తెగిపోవడం, చెట్లు కూలడం, రహదారులు జారే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలు అత్యవసరమైన పరిస్థితుల్లో మాత్రమే బయటకు రావాలని శంకర్ ప్రజలకు సూచించారు.

# నష్టపోయిన ప్రతి బాధితులకు పక్కా ఇండ్లు నిర్మిస్తాం

**టిడిపి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ**

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్):

కాశి నాయన మండలం సావిశెట్టి పల్లె గ్రామంలో భారీ వర్షం కారణంగా ఎస్సీ కాలనీలో 30 కుటుంబాలకు చెందిన మట్టిమిద్దెలు,బోధ కొట్టాలు వర్షానికి ఇబ్బందులు పడడంతో విషయం తెలుసుకున్న బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే వారిని పునావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. సాయంత్రం ఆమె సామిశెట్టిపల్లి గ్రామానికి చేరుకొని స్వయంగా బాధితులతో మాట్లాడి వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు.. వెంటనే బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్ కు ఫోన్ ద్వారా సమస్యను వివరించి వర్షం తగ్గిన వెంటనే బాధితులకు పక్కా గృహాలు నిర్మించాలని కోరారు. అనంతరం బాధితులకు దుప్పట్లు, బిస్కెట్లు,వాటర్ బాటిల్లు అందజేశారు. ఆమె మాట్లాడుతూ.. సుమారు 25 సంవత్సరాల క్రితం నిర్మించిన మిద్దెలు ప్రస్తుతం శిథిలావస్థకు చేరాయని తమ దృష్టికి వచ్చిందన్నారు. వెంటనే సంబంధిత అధికారులతో చర్చించి వర్షాలు తగ్గిన వెంటనే వారికి అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. వారికి కావలసిన అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేశామని తెలిపారు. ఎవరు అధైర్య పడవలసిన అవసరం లేదని తాము అన్ని విధాల అండగా ఉంటామని



బాధితులకు భరోసా కల్పించారు. ఆమె దృష్టికి వచ్చిన పలు సమస్యలను వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా వివరించి సమస్యను సత్వరమే పరిష్కరించే విధంగా కృషి చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వెంకటసుబ్బయ్య, బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి, సింగిల్ విండో ప్రెసిడెంట్ బంగారు గురువిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి,సర్పంచ్ సగిలి వర ప్రసాద్, శ్రీనివాసరెడ్డి,పంగా రవీంద్రారెడ్డి, రోహిత్ రెడ్డి, విజ య్ కుమార్ రెడ్డి, సుబ్బారెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, చెన్నా రెడ్డి, చిన్న రమణారెడ్డి గ్రామస్తులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండలంలోని పలు కల్వర్టులు పరిశీలించిన డి.ఎస్.పి, సీఐ, ఎస్ ఐ





జీలుగుమిల్లి(శుభోదయం న్యూస్):

మొంథా తుఫాన్ ప్రభావం దృష్ట్యా జీలుగుమిల్లి మండలంలో ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకొని పోలీసు శాఖ అప్రమత్తం అయింది. ఈ నేపథ్యంలో పోలవరం డీఎస్పీ, జీలుగుమిల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు, జీలుగుమిల్లి ఎస్ ఐ వి.క్రాంతికుమార్ తో కలిసి మండలం లో వంకవారిగూడెం గ్రామం తో పాటు పలు కల్వర్టులను స్వయంగా సందర్శించి పరిశీలించారు. వర్షాల కారణంగా నీటి మట్టం పెరుగుతున్న ప్రాంతాల్లో తగిన రక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలని, వాగులు, కల్వర్టులు, చెరువుల దగ్గర ప్రజలు గుంపులుగా ఉండకూడదని పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజల రాకపోకలకు అంతరాయం కలగకుండా తక్షణ మరమ్మత్తులు చేపట్టేలా సంబంధిత శాఖలకు సూచనలు జారీ చేశారు.తుఫాన్ సమయంలో అప్రమత్తంగా ఉండడం అత్యంత అవసరమని, ప్రమాదకర ప్రాంతాల్లో పోలీసు పహారా పెంచాలని డీఎస్పీ ఆదేశించారు. ఎటువంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినా వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజల ప్రాణభద్రతను కాపాడడం ప్రాధాన్యంగా తీసుకోవాలని, చిన్న నిర్లక్ష్యం కూడా ప్రమాదానికి దారి తీసే అవకాశం ఉందని పోలీసులు హెచ్చరించారు. ప్రజల సురక్షిత రవాణా, రహదారుల దుస్థితి, వర్ష జలాల ప్రవాహం వంటి అంశాలను సమీక్షించిన అధికారులు, తుఫాన్ ప్రభావం పూర్తిగా తగ్గేవరకు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రోడ్లు, కల్వర్టులు చెక్కుచెదరకుండా ఉండేందుకు తాత్కాలిక చర్యలు చేపట్టడం ద్వారా ప్రజలకు ఇబ్బంది లేకుండా చూసుకుంటామని అధికారులు తెలిపారు.

# సి.బెలగల్ మండలం కంపాడు గ్రామంలో రోడ్డు పర్యవేక్షణ





కర్నూలు జిల్లా, స్టాఫ్ రిపోర్టర్ పి నాగరత్నం (శుభోదయం న్యూస్):

సి.బెలగల్ మండలం కంపాడు గ్రామ పరిధిలో రహదారి పనుల పురోగతిని పరిశీలించే ఉద్దేశ్యంతో ఈరోజు రోడ్లు–భవనాలు శాఖ అధికారులతో పర్యటించారు. ఈ కార్యక్రమంలో గౌరవ కేడీసీసీ బ్యాంకు చైర్మన్ డి.విష్ణువర్ధన్ రెడ్డి కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి రోడ్లు–భవనాలు విభాగానికి చెందిన ఎస్సీ డీఈ .స్థానిక నాయకులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.అధికారులు మాట్లాడుతూ కంపాడు గ్రామ రహదారి నిర్మాణానికి సంబంధించిన టెండర్ ప్రక్రియ పూర్తయింది. కొన్ని రోజుల్లోనే పనులు ప్రారంభిస్తాము. నాణ్యతకు ఎటువంటి లోటు ఉండదు. అని ఆర్ అండ్ బి అధికారులు ఎస్సీ డీఈ మహేశ్వర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి మా ప్రాధాన్యత. ప్రజలకు అసౌకర్యం లేకుండా, పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించాం.అని తెలిపారు. టిడిపి ప్రభుత్వంలోనే గ్రామాల రహదారులు, డ్రైనేజీ కాలువల పనులు అభివృద్ధి చెందుతున్నాయని తెలియజేశారు.కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలు గత కొన్ని సంవత్సరాలుగా రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినందున రహదారి పనులపై ప్రభుత్వం దృష్టి సారించింది. అభివృద్ధి పనులు వేగంగా జరుగుతాయని అని పేర్కొన్నారు. పర్యవేక్షణలో పాల్గొన్న గ్రామస్థులు రహదారి పనులు త్వరలో ప్రారంభమవుతాయని సంబరాన్ని వ్యక్తం చేశారు. నాణ్యత ప్రమాణాలు పాటించేందుకు అధికారులు పూర్తి బాధ్యత తీసుకుంటున్నట్లు హామీ ఇచ్చారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రాణమ్మ మరియు మండల స్థాయి అధికారులు టిడిపి మండల అధ్యక్షులు చంద్రశేఖర్, సొసైటీ చైర్మన్ బి చిన్న తిమ్మప్ప, పోలకల్ అమర్, ధనుంజయ, భీమన్న మైనార్టీ నాయకులు దూద్ వలి కంపాడు టిడిపి నాయకులు సత్య రెడ్డి, రాముడు,మాజీ ఎంపీటీసీ యాకోబు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాలను సైతం పణంగా పెట్టి ప్రజలకు సేవ చేయడంలో పోలీసులు రెవెన్యూ నిజమైన హీరోలు

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్(శుభోదయం న్యూస్):

ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం సర్కిల్లో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో మోంథా హెచ్చరికలు జారీ అయిన దగ్గర్నుంచి వారి కుటుంబాలను సైతం వదులుకొని ప్రజల ప్రాణాలు కాపాడడానికి వర్షంలో తడుస్తూ ఎటువంటి ప్రాణ నష్టాలు జరగకుండా జంగారెడ్డిగూడెం పట్టణంలో ఏరియా ఆసుపత్రి సమీపంలో ఉన్న ప్రజలకు జంగారెడ్డిగూడెం గవర్నమెంట్ కాలేజీలో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి వారికి కావలసిన ఏర్పాట్లు చేస్తున్న జంగారెడ్డి గూడెం పోలీసులు. రెవెన్యూ మున్సిపల్ అధికారులు అభినందనలు తెలియజేస్తున్న నగర ప్రజలు



## గోపవరం మండలంలో ఉన్న చెరువులు పరిశీలించిన అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి

బద్వేల్ నియోజకవర్గం, గోపవరం మండలం, రిపోర్టర్ నాగేంద్ర (శుభోదయం న్యూస్):



కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం లో ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు అక్కడక్కడ చెరువులు తినటం వల్ల ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఉండడానికి చెరువుల దగ్గరికి వెళ్లి పరిశీలిస్తున్న టిడిపి మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి..గోపవరం మండల ప్రజలకు తెలియజేయడమేమనగా మొంథా తుఫాను వేగంగా తీరం వైపు దూసుకుని వస్తుంది. ప్రజల భద్రతే ప్రధమ లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుంది. పునరావాస కేంద్రాల్లో అన్ని రకాల సౌకర్యాలతో, ఎటువంటి లోటు లేకుండా ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ప్రజలు, ప్రభుత్వానికి సహకరిస్తూ, అధికారులు ఇచ్చే సూచనలు పాటించవలసిందిగా మండల టిడిపి అధ్యక్షులు సుధాకర్ రెడ్డి ప్రజలకి తెలియజేసారు....

## బ్రహ్మంగారి మఠం పీఠాధిపతి నియామకంలో అర్జీలు అందజేసిన మండల నాయకులు

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి(శుభోదయం న్యూస్):



బ్రహ్మంగారిమఠం లో గత గత నాలుగు సంవత్సరాల నుంచి పీఠాధిపతి నియామకం గురించి జరుగుతున్న చర్చ భాగంగా ఈరోజు మండలంలో దేవదాయ శాఖ వారికి కొన్ని అర్జీలు సమర్పించడం జరిగింది.. ఈ కార్యక్రమం మండల నాయకులు సుబ్బారెడ్డి శ్రీనివాసులు రెడ్డి కానాల మల్లికార్జున్ రెడ్డి ఓబుల్ రెడ్డి సుధాకర్ మరికొందరు నాయకులు పాల్గొన్నారు

## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎన్నిక

ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం రిపోర్టర్ కిషోర్ బాబు(శుభోదయం న్యూస్):



జంగారెడ్డిగూడెం తెలుగుదేశంపార్టీ పట్టణ సీనియర్ నాయకులు,ప్రముఖ న్యాయవాది మారిశెట్టి సత్యనారాయణ,చింతలపూడి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా నియమితులైన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన జిల్లా టిడిపి అధికార ప్రతినిధి పెనుమర్తి రామ్ కుమార్,రాష్ట్ర టిడిపి బీసీ సాధికార డైరెక్టర్ చేను ప్రసాద్,ననుబోలు అంజి. చేపల్లి అంజి, తదితరు కోటయ్య నాయకులు పాల్గొన్నారు.

## అనారోగ్య కారణంగా మహిళ ఆత్మహత్య

ముసునూరు, (శుభోదయం న్యూస్):



ముసునూరు మండలం, లోపూడి గ్రామానికి చెందిన పెరం జయమ్మ (47) అనారోగ్య కారణంగా ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటు చేసుకుంది. వివరాలలోకి వెళ్తే.. మృతురాలు పేరం జయమ్మ కొంతకాలంగా కంటి నొప్పితో బాధపడుతూ ఉండేవారు. 27-10-2025 ఉదయం పశువులను మైదానానికి తీసుకువెళ్ళిన ఆమె, అనారోగ్యాన్ని తట్టుకోలేక అడవి గట్టు క్రింద చెట్టు వద్ద పురుగుమందు తాగి అపస్మారక స్థితిలో పడిపోయారు. ఈ విషయం గమనించిన ఆమె కుమారుడు శ్రీనివాసరావు తక్షణమే పొరుగువారితో కలిసి నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే, చికిత్స పొందుతూ మధ్యాహ్నం 3.35 గంటలకు మృతురాలు జయమ్మ మరణించినట్లు వైద్యులు ప్రకటించారు.ఈ సంఘటనపై ముసునూరు పోలీస్ స్టేషన్ ఎస్ ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.





# రవితేజ, నవీన్ పొలిశెట్టి కాంబోలో సినిమా

మాస్ జాతర సినిమాతో మూవీ లవర్స్‌కు పక్కా వినోదాన్ని అందించేందుకు రెడీ అవుతున్నాడు టాలీవుడ్ యాక్టర్ రవితేజ. శుక్రవారం మాస్ జాతర పెయిడ్ ప్రీమియర్ వేయనున్నారు. ఈ చిత్రంతోపాటు కిశోర్ తిరుమల దర్శకత్వంలో కూడా ఆర్‌టీ 76 ప్రాజెక్టును చేస్తున్నాడు. ఈ మూవీ 2026 సంక్రాంతి రిలీజ్‌కు రెడీ అవుతుంది. కాగా ఈ రెండు సినిమాలు విడుదల కాకముందే రవితేజ కొత్త మూవీకి సంబంధించిన ఆసక్తికర వార్త ఫిలింనగర్‌లో రౌండప్ చేస్తోంది. జాతి రత్నాలు, ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ సినిమాలతో సూపర్ ఫేం సంపాదించాడు యంగ్ యాక్టర్ నవీన్ పొలిశెట్టి. ఈ టాలెంటెడ్ యాక్టర్ నటిస్తోన్న అనగనగా ఒక రోజు 2026 సంక్రాంతికి విడుదల కానుంది. కాగా ఈ ఇద్దరు సంక్రాంతి హీరోలు కలిసి ఓ సినిమా చేయబోతున్నారట. ధమాకా రైటర్ ప్రసన్నకుమార్ బెజవాడ రవితేజ, నవీన్ పొలిశెట్టి కోసం ఓ కథను సిద్ధం చేసి వారికి వినిపించగా.. ఇద్దరూ స్క్రిప్ట్‌కు బాగా కనెక్ట్ అయ్యారని ఇన్‌సైడ్ టాక్. ఎక్కడికి పోతావు చిన్నవాడా, నా సామి రంగా, నేను లోకల్, దాస్ కా ధమ్‌కీతోపాటు పలు చిత్రాలకు డైలాగ్స్ అందించాడు ప్రసన్న కుమార్ బెజవాడ. రవితేజ, నవీన్ పొలిశెట్టిలో కామిక్ టైమింగ్ విషయానికొస్తే ఎవరి స్టైల్ వారిదే. మరి అంతా అనుకున్నట్టు కుదిరితే రవితేజ, నవీన్ పొలిశెట్టి కాంబినేషన్ సిల్వర్ స్క్రీన్‌పై మ్యాజిక్ చేయడం పక్కా అని చెప్పొచ్చు. మరి ఈ క్రేజీ కాంబోపై రానున్న రోజుల్లో అధికారిక ప్రకటన ఏమైనా వస్తుందనేది చూడాలి. మరి ఈ ఇద్దరిని డైరెక్ట్ చేసేది ఎవరనేది ఆసక్తికరంగా మారింది.

# దాదాసాహెబ్ ఫాల్కే సలహా బోర్డ్ సభ్యురాలిగా సుధారెడ్డి



దాదా సాహెబ్ ఫాల్కే అంతర్జాతీయ చలనచిత్రోత్సవం సలహా బోర్డ్ సభ్యురాలిగా ప్రముఖ వ్యాపారవేత్త, సాంస్కృతిక రాయబారి సుధారెడ్డిని నియమితులయ్యారు. ఈమె కాకుండా బోర్డ్‌లో హిందూజా గ్రూప్ వైస్ ప్రెసిడెంట్ కల్నల్ పి.సి. సూద్, బరోడా మహారాణి హెచ్.హెచ్. రాధికరాజే గైక్వాడ్, వి.ఎం. సల్గావ్కార్ కార్పొరేషన్ చైర్మన్ దత్తరాజ్ సల్గావ్కార్, ఇండియన్ ఫ్యాషన్ డిజైనర్ మనీష్ మల్హోత్రా, ఇండియన్ కొరియోగ్రాఫర్ షియామక్ దావర్, దాదాసాహెబ్ ఫాల్కే ముని మనవరాలు గిరిజా ఫాల్కే మరాఠే, ఇన్ఫర్మేషన్ %డ% బ్రాడ్‌కాస్టింగ్ మంత్రిత్వ శాఖలో గౌరవనీయ సాంస్కృతిక నిపుణుడు %డ% మాజీ సెన్సార్ బోర్డు జ్యూరీ భావనా మర్చంట్, సినీపోలిస్ ఇండియా ఫిల్మ్ ప్రోగ్రామింగ్ %డ%డిస్ట్రిబ్యూషన్ హెడ్ మయాంక్ ష్రాఫ్ మరియు భారత ప్రభుత్వ ఇన్ఫర్మేషన్ %డ% బ్రాడ్‌కాస్టింగ్ మంత్రిత్వ శాఖలో క్రియేటివ్ ప్రొడ్యూసర్ %డ% మాజీ సెన్సార్ బోర్డు జ్యూరీ జ్యోతి బధేకా తదితరులు ఉన్నారు. భారతీయ సినిమా పితామహుడు దాదాసాహెబ్ ఫాల్కే వారసత్వంలో డీపీఐఎఫ్ఎఫ్ సలహా బోర్డ్.. సాంస్కృతిక ప్రతిష్టకు నిలయంగా ఉద్భవించింది. కళాకారులు, చిత్రనిర్మాతలు, పరిశ్రమ నాయకులను నిరంతరం గౌరవిస్తూనే సినిమా రంగంలో ప్రపంచ కేంద్రంగా భారతదేశం యొక్క స్థాయిని బలోపేతం చేస్తుంది. ఇకపోతే అక్టోబరు 29–30వ తేదీల్లో ముంబై వేదికగా దాదాసాహెబ్ ఫాల్కే అంతర్జాతీయ చలనచిత్రోత్సవ అవార్డులు–2025 కార్యక్రమం జరగనుంది.

# 10 రోజుల్లో రూ. 55 కోట్లు.. బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న ధ్రువ్ విక్రమ్ 'బైసన్'





తమిళ అగ్ర నటుడు విక్రమ్ తనయుడు ధ్రువ్ విక్రమ్ ప్రధాన పాత్రలో నటించిన 'బైసన్' చిత్రం బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది. ఈ చిత్రం విడుదలైన 10 రోజుల్లోనే రూ. 55 కోట్ల వసూళ్లను రాబట్టినట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ విషయాన్ని చిత్ర దర్శకుడు మారి సెల్వరాజ్ తెలుపుతూ.. బైసన్ రన్ ఇంకా కొనసాగుతుంది. మీ అందరి ప్రేమకు ధన్యవాదాలు అంటూ రాసుకోచ్చాడు. ఈ సినిమాకు పాజిటివ్ టాక్ రావడంతో రెండో వారంలో ఈ చిత్రానికి భారీగా స్క్రీన్స్ పెరిగాయి. ముఖ్యంగా తమిళనాడు, కర్ణాటక, కేరళలో థియేటర్‌లు పెరగడంతో మంచి కలెక్షన్లు రాబడుతుంది ఈ చిత్రం. ధ్రువ్ విక్రమ్, అనుపమా పరమేశ్వరన్ జోడీగా నటించిన ఈ సినిమాకు మారి సెల్వరాజ్ దర్శకత్వం వహించాడు. ఈ సినిమాను పా.రంజిత్ నీలం ప్రొడక్షన్స్, అప్లాజ్ ఎంటర్‌టైన్‌మెంట్, శాంతి సినిమాస్ బ్యానర్‌లు సంయుక్తంగా నిర్మించాయి. పశుపతి, రజిషా విజయన్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలో నటించారు.

# అల్లు అర్జున్- అట్లీ మూవీ.. హీరోయిన్‌గా మృణాల్ ఠాకూర్



పుష్ప –2 బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత అల్లు అర్జున్ మరో భారీ బడ్జెట్ ప్రాజెక్ట్‌లో నటిస్తున్నారు. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీతో ఆయన జతకట్టారు. వీరిద్దరి కాంబోలో తొలిసారి వస్తోన్న సైన్స్ ఫిక్షన్ యాక్షన్ మూవీపై అభిమానుల్లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. అయితే ఈ సినిమాలో హీరోయిన్ ఎవరనే దానిపై కొన్ని నెలలుగా చర్చ నడుస్తూనే ఉంది. ఇప్పటికే ఈ మూవీలో బాలీవుడ్ భామ దీపికా పదుకొణెను ఎంపిక చేసినట్లు వార్తలొచ్చాయి. అంతే కాకుండా మరో ముగ్గురు రష్మిక, జాన్వీ కపూర్, మృణాల్ ఠాకూర్ కూడా నటిస్తున్నారని టాక్ నడిచింది. ఈ నేపథ్యంలోనే తాజాగా హీరోయిన్‌కు సంబంధించిన మరో వార్త నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఈ భారీ ప్రాజెక్ట్‌లో సీతారామం బ్యూటీ హీరోయిన్‌గా కన్‌ఫామ్ అయినట్లు సోషల్ మీడియాలో టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే మృణాల్ షూట్‌లో కూడా పాల్గొన్నారని లేటెస్ట్ అప్‌డేట్. అంతేకాకుండా అల్లు అర్జున్‌తో కీలక సన్నివేశాలు షూట్ చేసినట్లు తెలుస్తోంది. ఈ కాంబోలో మృణాల్ ఎంట్రీలో మూవీపై మరింత బజ్ ఏర్పడింది. ఇప్పటికే ఈ సినిమాకు హాలీవుడ్ టచ్ ఇచ్చేందుకు మేకర్స్ రెడీ అయ్యారు. ఈ మూవీలో హాలీవుడ్ హీరో విల్ స్మిత్ సైతం నటిస్తున్నట్లు కూడా వార్తలొచ్చాయి. అంతర్జాతీయ మార్కెట్‌ను టార్గెట్ చేస్తూ మరికొందరిని హాలీవుడ్ పరిశ్రమకు చెందిన నటీనటులను ఈ మూవీ కోసం తీసుకోనున్నట్లు తెలిసింది. ఈ సినిమాను దాదాపు రూ. 800 కోట్ల బడ్జెట్‌తో సన్ పిక్చర్స్ అధినేత కళానిధి మారన్ నిర్మిస్తోన్న సంగతి తెలిసిందే.




# ఈ సారి మామూలుగా ఉండదు'.. డకాయిట్ కొత్త రిలీజ్ డేట్

టాలీవుడ్ హీరో అడివి శేష్, మృణాల్ ఠాకూర్ జంటగా నటిస్తోన్న ఇంటెన్స్ యాక్షన్ ప్రేమకథా చిత్రం డకాయిట్ ఇప్పటికే రిలీజ్ తేదీ ప్రకటించినా అనివార్య కారణాలతో వాయిదా పడుతూనే వస్తోంది. గతంలో ఈ ప్రాజెక్ట్ నుంచి కోలీవుడ్ భామ శృతిహాసన్ అనూహ్యంగా తప్పుకుంది. ఇది కూడా సినిమా ఆలస్యానికి కారణం కావొచ్చని తెలుస్తోంది. ఆ తర్వాత సీతారామం బ్యూటీ మృణాల్ ఠాకూర్ ఈ మూవీలో హీరోయిన్‌గా చేస్తోంది. మొదట ఈ చిత్రాన్ని డిసెంబర్ 25న క్రిస్మస్ సందర్భంగా రిలీజ్ చేస్తామని మేకర్స్ ప్రకటించారు. కానీ వారు అనుకున్న తేదీ ప్రకారం కుదరకపోవడంతో తాజాగా కొత్త విడుదల తేదీని ప్రకటించారు డకాయిట్ మేకర్స్. వచ్చే ఏడాది ఉగాది కానుకగా డకాయిట్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్లు ప్రకటించారు. 'ఈ సారి మామూలుగా ఉండదు.. వెనక్కి తిరిగి చూసేదే లేదు' అంటూ అడివి శేష్ మూవీ పోస్టర్‌ను పంచుకున్నారు. వచ్చే ఏడాది మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో డకాయిట్ సందడి చేయనుందని ట్విటర్‌లో పోస్ట్ చేశారు. దీంతో అడివి శేష్ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఈ మూవీని షానీల్ డియో దర్శకత్వంలో తెరకెక్కిస్తున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ తెలుగు, హిందీ భాషల్లో ఈ చిత్రం నిర్మిస్తున్నారు. అడివి శేష్ నటించిన 'క్షణం', గూఢచారితో సహా పలు తెలుగు సినిమాలకు కెమెరామేన్‌గా చేసిన షానీల్ డియో ఈ మూవీతో డైరెక్టర్‌గా పరిచయం అవుతున్నారు. ఈ సినిమాలో బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపించనున్నారు. కాగా.. ఇప్పటికే ఈ మూవీ గ్లింప్స్ రిలీజ్ చేయగా ఆడియన్స్‌ను ఆకట్టుకుంది.